జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 223 | హైదరాబాద్, జూన్ 2 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# కమలంతో దోస్తీపై మహానాడులో చర్చ




**హైదరాబాద్, జూన్ 1, (ప్రజాపాలన ప్రతినిధి) :** బీజేపీతో ఎప్పుడెప్పుడు చట్టపట్టాలు కట్టుకుందామా? అని తెలుగుదేశం పార్టీ తెగ ఆత్ర పడిపోతోంది. దేశమంతా కేంద్ర ప్రభుత్వ వైఖరిని, కరోనా కట్టడిలో వైఫల్యాలను దుమ్మెత్తి పోస్తుంటే జాతి ప్రయోజనాల కోసం మీకు మద్దతిస్తామంటూ టీడీపీ తాపత్రయంగా ముందుకు వస్తోంది. తెలుగుదేశం పార్టీ మహానాడు కి గతంలో పార్టీ శ్రేణుల్లో చాలా ఆదరణ ఉండేది. అంతర్గతంగా పార్టీ పనితీరును సమీక్ష చేసుకునేవారు. బహిరంగంగా పార్టీ సిద్ధాంతాల అమలుకు అజెండాను తీర్మానాల రూపంలో ప్రవేశపెట్టేవారు. రాజకీయ మేళానే అయినప్పటికీ పార్టీకి సంబంధించి విధానపరమైన నిర్ణయాలకు అతి పెద్ద వేదిక మహానాడు. తాజాగా జరిగిన మహానాడును అధికార వైఎస్సార్ కాంగ్రెసు పార్టీని తిట్టిపోయడానికే తప్ప మరే రకంగానూ సద్వినియోగం చేయలేకపోయారు. కనీసం పార్టీ వరస ఓటములకు, వైఫల్యాలకు సుతిమెత్తగా అయినా పరిష్కారాలు వెదికే ప్రయత్నాలు చేయలేదు. ప్రజల మనసులో ఏముందో తెలుసుకోకుండా ముఖ్యమంత్రిపై వ్యక్తిగత కక్షనే మహానాడు ప్రతిబింబించింది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించే మీడియా సమావేశాలకు, మహానాడు తీర్మానాలకు పెద్దగా తేడా లేదు. మరోసారి ప్రభుత్వాన్ని తిట్టిపోయడానికి ఈ వేదికను వాడుకోవడం మినహా నిర్మాణాత్మకంగా సాధించిందేమీ లేదు. నవరత్నాల వల్ల ప్రజల భవిష్యత్ ప్రయోజనాలకు ఇబ్బంది ఏర్పడుతుంది. రాష్ట్రం రుణ సంక్షోభంలో కూరుకుపోతుంది. అయిదారేళ్ల తర్వాత భారీగా ప్రజలపై పన్నుల భారం పడుతుంది. ఆ కోణంలో ఆలోచించి ప్రజలను చైతన్య పరచకుండా నవరత్నాలు నకిలీ రత్నాలంటూ వ్యక్తిగత అసూయను వెలిగక్కారు. నిజానికి ప్రజలు ఉచితంగా అందివచ్చే

మిగతా 2వ పేజీలో..

## పదే పదే కోర్టు మెట్లు ఎక్కేలా చేయకండి

### కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు హితవు




**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** ఒకే విధమైన సమస్యపై ప్రజలు పదే పదే న్యాయస్థానాలను ఆశ్రయించవలసిన పరిస్థితిని అధికారులు కల్పించకూడదని ఢిల్లీ హైకోర్టు చెప్పింది. ఇటువంటి పరిస్థితిని నివారించడానికే జాతీయ వ్యాజ్య విధానం (నేషనల్ లిటిగేషన్ పాలసీ)ని ఏర్పాటు చేసిన సంగతిని గుర్తు చేసింది. ఏదైనా సమస్యపై న్యాయస్థానం లేదా ట్రైబ్యునల్ ఒకసారి తీర్పు చెప్పిన తర్వాత, అదే విధమైన సమస్యపై సంబంధిత అధికారులు ఈ తీర్పునకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపింది. నేషనల్ లిటిగేషన్ పాలసీని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని హైకోర్టు తెలిపింది. న్యాయస్థానం లేదా ట్రైబ్యునల్ ఏదైనా కేసులో తీర్పు చెప్పినపుడు, ఆ కేసులోని అంశాల వంటివే ఆ తదుపరి కాలంలో ఎదురైనపుడు, ఆ కేసులో తీర్పునకు అనుగుణంగా అధికారులు చర్య తీసుకోవాలని తెలిపింది. ఒకే రకమైన సమస్యపై పదే పదే కోర్టుకు వెళ్ళేలా ప్రజలను అధికారులు బలవంతం చేయకూడదని, ప్రజలను బహిష్కరించకూడదని తెలిపింది. వ్యాజ్యాల హెచ్చువేతను నివారించాలని పేర్కొంది. ఒకే విధమైన సమస్యపై మళ్ళీ మళ్ళీ న్యాయస్థానాలను, ట్రైబ్యునళ్ళను ఆశ్రయించవలసిన అవసరాన్ని నివారించడానికే నేషనల్ లిటిగేషన్ పాలసీని రూపొందించారని తెలిపింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీఎన్ పటేల్, జస్టిస్ జ్యోతి సింగ్ ధర్మాసనం ఈ హితవు పలికింది. ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను నిర్వహిస్తున్న ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ పిటిషన్‌పై హైకోర్టు ఈ విధంగా స్పందించింది. కస్టమ్స్ ఎక్సయిజ్ అండ్ సర్వీస్ ట్యాక్స్ అపిలేట్ ట్రైబ్యునల్ రూలింగ్‌ను అమలు చేయాలని ఆదేశించాలని కోరుతూ ఈ పిటిషన్ దాఖలైంది. ఈ కంపెనీ ఉపయోగించిన విమాన భాగాలను మరమ్మతు చేసిన తర్వాత మళ్ళీ తిరిగి మన దేశానికి దిగుమతి చేసుకున్నట్లయితే, వాటికి ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (ఐజీఎస్‌టీ) నుంచి మినహాయింపు ఉందని రూలింగ్ ఇచ్చిందని, ఈ రూలింగ్‌ను అమలు చేయాలని ఆదేశించాలని పిటిషనర్ కోరారు.

## బంగారు తెలంగాణగా మార్చేదాక విశ్రమించను

### తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



హైదరాబాద్: ప్రజలు ఇచ్చిన భరోసాతో రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే వరకు విశ్రమించనని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పోరాటాలు, బలిదానాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తుచేసుకున్నారు. "దేశం గర్వించదగ్గ రీతిలో రాష్ట్రాన్ని నిలబెట్టుకున్నాం. నాటి ఉద్యమ నినాదాలను రాష్ట్రం ఒక్కొక్కటిగా అమలుచేస్తోంది. అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలుచేస్తున్నాం" అని కేసీఆర్ తెలిపారు.

## శరద్ పవార్‌తో దేవేంద్ర ఫడ్నవీస్ భేటీ... సర్వత్రా ఆసక్తి



**ముంబై, ప్రజాపాలన ప్రతినిధి :** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్‌తో భేటీ కావడంతో అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు. అయితే తాను మర్యాద పూర్వకంగానే పవార్‌ను కలిశానని దేవేంద్ర ఫడ్నవీస్ ట్వీట్ చేశారు. దేవేంద్ర ఫడ్నవీస్ సోమవారం ఇచ్చిన ఓ ట్వీట్‌లో తాను మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ నేత శరద్ పవార్‌ను ముంబైలోని ఆయన నివాసంలో కలిశానని తెలిపారు. ఇది మర్యాదపూర్వక సమావేశమని తెలిపారు. వీరిద్దరూ కనిపిస్తున్న ఓ ఫొటోను కూడా షేర్ చేశారు. శరద్ పవార్‌కు ఇటీవల ఓ స్వల్ప శస్త్ర చికిత్స జరిగింది. ఆ తర్వాత ఆయనను కలిసిన తొలి బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్. దీంతో ఈ సమావేశానికి రాజకీయ ప్రాధాన్యం ఏమైనా ఉందేమోననే చర్చ జరుగుతోంది. 2019లో దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం 80 గంటల తర్వాత కూలిపోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత శివసేన, ఎన్‌సీపీ, కాంగ్రెస్ కలిసి మహా వికాస్ ఆఘాడీ కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఈ కూటమి రూపకర్త శరద్ పవార్ అనే సంగతి తెలిసిందే.

## రేషన్ డీలర్ల సమ్మె ఆలోచన విరమణ

### రేషన్ డీలర్లతో మంత్రి గంగుల చర్చలు సఫలం



**హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి :** డిమాండ్లు నెరవేర్చాలంటూ రేషన్ డీలర్లు మంగళవారం నుంచి సమ్మె నిర్వహించేందుకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మంత్రి గంగుల కమాలకర్ రేషన్ డీలర్ల సంఘం నేతలతో జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. ఫలితంగా రేషన్ డీలర్ల సమ్మె ఆలోచన విరమించుకునేందుకు సిద్ధమయ్యారు. చర్చల్లో భాగంగా రేషన్ డీలర్లకు

## రెండేళ్లలో మోడ్రన్ జైలును నిర్మిస్తాం

### జైళ్ల శాఖ డీజీ రాజీవ్ త్రివేది



**వరంగల్, ప్రజాపాలన ప్రతినిధి :** వరంగల్‌లోని సెంట్రల్ జైలుని మంగళవారం జైళ్ల శాఖ డీజీ రాజీవ్ త్రివేది సందర్శించారు. కాగా గతంలో కేసీఆర్ వరంగల్ పర్యటన సందర్భంగా సెంట్రల్ జైలు స్థానంలో ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ఆదేశించారు. ఇందులో భాగంగానే వరంగల్ సెంట్రల్ జైలును వేరే చోటికి తరలిస్తున్నారు.

దీనిలో భాగంగా ఖైదీలను వివిధ జైళ్లకు తరలిస్తున్నట్లు రాజీవ్ త్రివేది పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " ప్రస్తుతం ఈ జైలులో 956 మంది ఖైదీలు, 2,667 మంది సిబ్బంది ఉన్నారు. ఇవాళ మొత్తం 119 మంది ఖైదీలను తరలిస్తున్నారం. 15 రోజుల్లోగా ఖైదీల తరలింపు ప్రక్రియను పూర్తి చేస్తాం. త్వరలో వరంగల్ సెంట్రల్ జైలును వేరొకచోట మోడ్రన్ జైల్‌గా నిర్మిస్తాం. కొత్త జైలు నిర్మాణం కోసం భూ సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. రెండేళ్లలోగా ఆధునిక టెక్నాలజీతో కొత్త జైలును మోడ్రన్ జైలుగా నిర్మాణం చేపడతాం. ఎంజీఎం మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, సెంట్రల్ జైల్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ త్వరలో శంకుస్థాపన చేయనున్నారు." అని రాజీవ్ త్రివేది పేర్కొన్నారు.

## సరుకు రవాణాలో రికార్డులకెక్కిన ఇండియన్ రైల్వే




**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** భారతీయ రైల్వే మరోసారి రికార్డులకెక్కింది. మే నెలలో అత్యధికంగా సరుకు రవాణా చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. కరోనా సంక్షోభం వేళ గత నెలలో 114.8 మిలియన్ టన్నులు రవాణా చేసింది. మే 2019లో 104.6 టన్నుల సరుకు రవాణా చేసింది. ఇప్పటి వరకు అదే అత్యధికం కాగా, ఇప్పుడా రికార్డు బద్దలైంది. 2019 మేతో పోలిస్తే ఇది 9.7 శాతం అధికం. భారతీయ రైల్వేకు గత నెలలో ఆదాయం, సరుకు రవాణా ఎక్కువగా ఉందని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. మేలో చేసిన మొత్తం సరుకు రవాణాలో 54.52 మిలియన్ టన్నుల బొగ్గు, 15.12 మిలియన్ టన్నుల ఇనుప రజను, 5.61 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు, 3.68 మిలియన్ టన్నుల ఎరువులు, 3.18 మిలియన్ టన్నుల మినరల్ అయిల్, 5.36 మిలియన్ టన్నుల సిమెంట్ (క్లింకర్ కాకుండా), 4.2 మిలియన్ టన్నుల క్లింకర్ ఉన్నట్టు రైల్వే పేర్కొంది. ఫలితంగా గత నెలలో 11,604 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

మే నెలలో వేగన్ టర్న్ అరౌండ్ టైమ్ 26 శాతం మెరుగైందని రైల్వే పేర్కొంది. 2019 మేలో ఇది 6.46 రోజులుగా ఉండగా, మే 2021లో అది 4.81 శాతానికి తగ్గింది. అలాగే, గత 18 నెలలుగా సరుకు రవాణాలో వేగం పెరిగిందని రైల్వే తెలిపింది.



## నెల్లికుదురు ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర అడ్మిషన్లు ప్రారంభం



**మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం (ప్రజా పాలన ప్రతినిధి) :** స్థానిక మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాస్ తెలిపారు,ఆసక్తిగల విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోగలరని, కళాశాల యందు ఎంపీసీ, బైపీసీ,ఎం ఈ సి,సి ఈ సి, గ్రూపులు ఉన్నాయి ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉంటాయని తెలిపారు, కళాశాల ప్రత్యేకతలు ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు ఏకరూప దుస్తులు 100 మంది అమ్మాయిలకు ఉచిత హాస్టల్ వసతి నీట్,ఐ ఐ టి,సి పి టి,సి ఎస్ పరీక్షలకు సంబంధించి ప్రత్యేక తరగతులు నిరంతర పర్యవేక్షణలో స్టడీ అవర్స్, స్లిప్ టెస్ట్ లూ యూనిట్ త్రైమాసిక అర్ధ వార్షిక ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించబడును, అధునాతనమైన శాస్త్రసాంకేతిక సృజనాత్మకతను పెంపొందించుటకు మండలంలోని ఏ టి ఎల్ ల్యాబ్ సౌకర్యం కలిగి ఉన్న ఏకైక పాఠశాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు ఉపకార వేతన సదుపాయం కలదు. కొవిడ్-19 నిబంధనలు పాటిస్తూ ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ తరగతులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ కోరారు. అవసరమైన ధ్రువీకరణ పత్రములు: ఆధార్ జిరాక్స్,ఎస్ఎస్సి ఆన్లైన్ మెమో హాల్టికెట్, కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జిరాక్స్,ఫోటోలు తప్పనిసరి అని తెలిపారు. వివరాలకు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ 9505969704,9652821544

## వలస కూలీలకు, యాచకులకు అన్నదానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం టౌన్ ప్రజా పాలన ప్రతినిధి :** ఈరోజు భద్రాచలంలోనే బ్రిడ్జి సెంటర్లో చెక్ పోస్ట్ వద్ద వలస కూలీలు యాచకులు అన్నార్తులకు కరోనా లాక్డౌన్ దృశ్య ఇబ్బంది పడుతున్న వారికి భద్రాచలం ఏ ఎస్ పిడాక్టర్ వినీత్ జి ఐపీఎస్. సి ఐ. టీ. స్వామి మరియుప్రొహిబిషన్ ఎస్సైలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం వితరణ జరిగింది.

## పేద ప్రజలను ఆదుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం టౌన్ ప్రజా పాలన ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో విలేకరుల సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ నిత్యం ప్రజలతో సంబంధాలు ఉన్న అధికారులు, విలేకరులు ,ఆర్ఎంపీ డాక్టర్లు, మెడికల్ షాపులు ,కూరగాయల వ్యాపారం, కిరాణం, పెట్రోల్ బంక్ లో పని చేసేవారు, వివిధ వ్యాపారాలు చేసే వారందరికీ కూడా ముందు వరుసలో వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల మరింత మందికి వ్యాపించ కుండా అరికట్టవచ్చు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల కు ఉచితంగా వ్యాక్సిన్ పంపిణీ చేస్తోంది కానీ రాష్ట్రాలు సరైన నిర్ణయాలు తీసుకోకుండా వాటినే వృధా చేశారు, చత్తీస్గఢ్ ముఖ్యమంత్రి అయితే ఏకంగా బీజేపీ టీకా అని చెప్పి మాకు అవసరంలేదు అని చెప్పి హేళన చేశారు, తెలంగాణ ప్రభుత్వం కూడా సరిగా పట్టించుకోకుండా మాకు సంబంధం లేదన్నట్లుగా కేంద్రంపై నెట్టేసి కూర్చుంది, దేశవ్యాప్తంగా 17 లక్షల వ్యాక్సిన్ డోసులు వృధా అయింది, తెలంగాణలో 49 వేల వ్యాక్సిన్ డోసులు వృధా చేసినారు, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించక ఇప్పుడు వ్యాక్సిన్ కోసం ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రులకు వస్తున్నారు, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 20 కోట్ల వ్యాక్సిన్ డోస్ లు వేసినారు.వ్యాక్సిన్ తయారీలో మన దేశం రెండవ స్థానంలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టేసి, చేతులు దులుపుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేయాలి, లాక్ డౌన్ కారణంగా చాలామంది ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు, కావున తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవాలని చెప్పి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో కిసాన్ మోర్చాజిల్లా ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమ్మె ఆలోచన విరమణ

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాల్సిన కమీషన్ పాత బకాయిలు రూ.28 కోట్లు విడుదల చేస్తామని.. కరోనాతో మరణించిన రేషన్ డీలర్ల స్థానంలో ఎటువంటి నిబంధనలు లేకుండా.. వారి కుటుంబ సభ్యులకే రేషన్ డీలర్ పోస్టు ఇస్తామని మంత్రి గంగుల హామీ ఇచ్చారు. రేషన్ డీలర్ల కమీషన్ పెంపు విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

# 18వ రోజు అన్నవితరణ కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం టౌన్ ప్రజాపాలన ప్రతినిధి :** కొవిడ్ 19 నియంత్రణ లో బాగంగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిన లాక్ డౌన్ వల్ల ఆకలితో ఉన్న అన్నార్తులకు, యాచకులకు భోజనం అందించాలనే ఉద్దేశంతో మన "భద్రాద్రి హరిహర క్షేత్ర" శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, నవగ్రహ మండపం తరపున శ్రీ శివన్ గురు స్వామి ఆశీస్సులతో 14/05/21 శుక్రవారం నుండి మొదలు పెట్టిన అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం లో భాగం గా నేడు అనగా 01-06-21 నాడు అత్తిలి వాస్తవ్యులు శ్రీ నేదూరి పెద్దిరాజు శ్రీమతి అనసూయ వారి కుమార్తె కరుణ కుమారుడు కిరణ్ పెద్ద కుమార్తె శ్రీమతి హేమ అల్లుడు శ్రీ జయరాజ్ దంపతుల ఆర్థిక సహకారం తో నేటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నప్రసాద పాకెట్స్ ను ఆలయ ప్రాంగణంలో అన్నార్తులకు పాకెట్స్ ను ముఖ్య అతిథి గా మన భద్రాచలం తహశీల్దార్ శ్రీ శ్రీనివాస యాదవ్, ఆర్ ఐ శ్రీ నరసింహ రావు గారు అందజేయగ ,ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ ఐసొలేషన్ వార్డ్ లో అదే విధంగా పలు ప్రాంతాల్లో ఉన్న సుమారు 200 మందికి ( అన్నం, కూర, సాంబార్, పెరుగు మరియు మంచినీటి పాకెట్స్) తో కూడిన అన్నప్రసాద పాకెట్స్ అందించడం జరిగింది. మొదటి లాక్ డౌన్ సమయం లో 68 రోజులు అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే విధంగా ప్రతి రోజూ లానే ఇవ్వాళ కూడా బీపీఎల్ రోడ్, మణుగూరు రోడ్ లో సంచరించే వానర జాతికి అందిస్తున్న ఆహారం, పళ్ళు అందించడం జరిగింది. వానర( కోతి) జాతికి అందిస్తున్న ఆహారానికి సంబంధించి మీ వంతు సాయం గా మీ వద్ద ఉన్న ముడి బియ్యం ఆలయానికి అందజేయాలని కోరుకుంటు న్నాము. ఈ రోజు కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు సీ హెచ్ ఎన్ ఎస్ ఎస్ శర్మ, ఆకుల సత్తిబాబు , నేలటూరి రమణ, శీలం మల్లా రెడ్డి, పీ వీ రావు, బండారు శ్రీకాంతు,రావూరి రాంపండు, మోహన్, సురేష్, పిల్లా మణికంఠ పాల్గొన్నారు. వేసవి కాలం వచ్చి ఎండలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి ఎండ వేడిమికి ఇబ్బంది పడే వృద్ధులకు మజ్జిగ ఇవ్వాలనే ఉద్దేశంతో 24-03-21 నుండి సరోజిని వృద్ధాశ్రమం వారికి పెరుగు ఇవ్వడం జరుగుతుంది.

## జర్నలిస్టులకు నిత్యావసర సరుకులు ఇచ్చిన మీర్ పేట పోలీసులు



**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** కరోనా మహమ్మారి వైరస్ విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తలు అందిస్తూ విధి నిర్వహణలో జర్నలిస్టులు రేయింబవళ్లు ఎంతో కృషి చేస్తున్నారని మీర్ పేట్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జర్నలిస్టులు విధినిర్వహణలో వార్త సేకరించడానికి ఎన్నో విధాలుగా కృషి చేస్తూ, అధికారులకు, ప్రజలకు చేరవేస్తున్నారుని. వారి సేవలకు వెలకట్టలేని జర్నలిస్టులకు మంగళ వారం నాడు మీర్ పేట్ పోలీస్ స్టేషన్లో నిత్యావసర సరుకు లు మీర్ పేట్ సిఐ మహేందర్ రెడ్డి, ఎస్ ఐ ఉదయ్ భాస్కర్, పోలీస్ స్టేషన్ ఎస్ఐలు అందజేశారు. అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ప్రజలు పడిన బాధలు అధికారులు తెలియ జేయడానికి వార్తలు, అదే విధంగా కరోనా రెండవ దశ తీవ్రతను, లాక్డౌన్ లో జరుగుతున్న సంభాషణలు ఎప్పటికప్పుడు పోలీస్ సిబ్బందికి, అధికారులకు జర్నలిస్టులు రేయింబవళ్లు వార్తలు సేకరించి ప్రచారస్తున్నారు. ఈ వార్తలు ప్రజలకు అధికారులకు తెలుపుతున్నారనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ జర్నలిస్టులు, ఎలక్ట్రాన్ జర్నలిస్టులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెళ్ళి కొడుకును ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కవితక్క



**జగిత్యాల, జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి):** జగిత్యాల జిల్లాలో మంగళ వారం రోజున పర్యటనలో భాగంగా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సోదరుడు వెంకటేష్ పెండ్లి కోడుకు ముస్తాబుకు విచ్చేసిన నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క విచ్చేసి వెంకటేష్ ను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. కవితక్క వెంట ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ దావ సురేష్ కూడ అక్షింతలు వేసి ఆశీర్వాదించారు.

## మాస్కులు పంపిణీ చేసిన బీజేపీ నేతలు



**సారంగాపూర్, జూన్ 01 (ప్రజాపాలన ప్రతినిధి):** సారంగాపూర్ మండలంలోని సేవ హీ సంఘటన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ మరియు బిజేవైయం మండల అధ్యక్షులు దీటీ వెంకటేష్ అధ్వర్యంలో మంగళవారం రోజున లచక్కపెట్ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు మాస్కులను మరియు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు. అనంతరం వరుణ్ మాట్లాడుతూ భౌతిక దూరం పాటించి మస్కులు తప్పకుండ ధరించాలని జాగ్రత్తలు పాటించి కరోనాను తరిమివేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట రాజేందర్ ఎగ్గే రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ డివిజన్‌లోని స్మశాన వాటికకు సీసీ రోడ్డు పనులు



**బాలపూర్:(ప్రతినిధి) ప్రజా పాలన :** దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని కార్పొరేషన్ అధికారులు అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పదవ డివిజన్ కార్పొరేటర్ బొద్ర మో నీ రోహిణి రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కుర్మల్ గూడ గ్రామంలో గ్రామస్తులందరూ స్మశాన వాటిక కు వెళ్లే దారి సిసి రోడ్డు పనులను ప్రజాప్రతినిధులతో పాటు కార్పొరేషన్ అధికారులు మంగళవారం నాడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ అధికారులు మాట్లాడుతూ.... వివిధ డివిజన్లలో దశల వారీగా అభివృద్ధి పనులు పూర్తవుతాయని కాలనీ వాసులకు ప్రజలందరికీ చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ భర్త మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి, కార్పొరేషన్ డి ఇ అశోక్ రెడ్డి, ఏ ఈ బిక్కు నాయక్, స్థానిక కార్పొరేటర్ భర్త బొద్ర మో నీ రమేష్ ముదిరాజ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కమలంతో దోస్తీపై మహానాడులో చర్చ

(మొదటిపేజీ తరువాయి)

నవరత్నాల పట్ల సంపూర్ణ సంతృప్తితో ఉన్నారు. పర్యవసానాలు, పరిణామాలపై వారికి అవగాహన లేదు. ప్రధాన ప్రతిపక్షంగా , కీలకమైన రాజకీయ పార్టీగా ఆయా అంశాలను వెలికితీయాల్సిన తెలుగుదేశం రొట్టకొట్టుడు విమర్శలు, ఆరోపణలకే పరిమితమైతే ప్రయోజనం శూన్యం.ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ని ఆరాధించే , అభిమానించే కోట్లాది కార్యకర్తలు, మధ్యతరగతి ప్రజలు సైతం ఆయన పట్ల వైముఖ్యం పెంచుకున్నారు. తాజా పరిణామాలతో అసమర్థ ప్రధానిగా ఆయనను భావిస్తున్నారు. ప్రధాని రాజీనామా చేయాలనే డిమాండ్ వచ్చిన వెంటనే కోట్లాది మంది మద్దతు పలికారు. ప్రధాని మోడీ పాప్యులారిటీ నెగిటివ్ కోణంలో దూసుకుపోతోంది. ప్రాంతీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగానే దుయ్యబడుతున్నాయి. వాక్సిన్లు వంటి జాతీయ కార్యక్రమాలను పూర్తిగా అమలు చేయకుండా కేంద్రం డబ్బుల లెక్కలు వేసుకుంటోంది. ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మరోవైపు రెమ్ డెసివర్ వంటి మందులనూ తాము సరఫరా చేయమని చెప్పేసింది. కేంద్రప్రభుత్వం వాక్సిన్లను కొనుగోలు చేస్తే సగం రేటుకే అవి లభిస్తాయి. అదే రాష్ట్రాలైతే రెట్టింపు ఖర్చు పెట్టాలి. ఎవరు వ్యయం చేసినా ప్రజల ప్రాణాలకు సంబంధించిందే. దేశం, జాతీయ భావం గురించి మాట్లాడే బీజేపీ తన తెంపరితనాన్ని చాటుకుంటోంది. తీవ్రమైన విమర్శలు వచ్చినా వెనక్కి తగ్గడం లేదు. బుకాయిస్తోంది. వాక్సిన్ల కార్యక్రమం తాను స్వీకరించేందుకు సిద్ధం కావడం లేదు. ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లో మహానాడు సాగితే కనీసం కేంద్ర బాధ్యతను గుర్తు చేసేందుకు కూడా టీడీపీ ప్రయత్నించలేదు. మిగిలిన రాజకీయ అంశాల్లో అంటకాగాలని అనుకోవచ్చు. తప్పు లేదు. కానీ ఆరోగ్య విషయంలో సైతం ఉదాసీనంగా, నిర్లిప్తమైన రాజకీయ పార్టీగా టీడీపీ మిగిలిపో దలచింది. కేంద్రమంటే అంతగా భయపడాల్సిన అవసరమేమొచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుంది.ఆంధ్రప్రదేశ్ వంటి మధ్య తరహా రాష్ట్రానికే తన ప్రభావం పరిమితమైనా జాతీయ పార్టీగా ట్యాగ్ లైన్ తో ఆత్మసంతృప్తి పొందుతోంది టీడీపీ. జాతి ప్రయోజనాల కోసం కేంద్రానికి మద్దతు ఇస్తామంటూ మహానాడులో ప్రత్యేకంగా పేర్కొన్నారు. నేరుగా బీజేపీతో కలిసి పనిచేస్తామని చెప్పకుండా జాతి ప్రయోజనాలు అనే ముసుగు వేయడంపై వైసీపీ ఆక్షేపిస్తోంది. దేశంలోనే సీనియర్ రాజకీయ వేత్తలలో ఒకరిగా ఉన్న చంద్రబాబు కేంద్రం ముందు మోకరిల్లుతున్నారనేందుకు ఇంతకు మించి ఉదాహరణ లేదు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, పన్నెండు సంవత్సరాలు ప్రతిపక్ష నాయకునిగా చంద్రబాబు ట్రాక్ రికార్డు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పట్లో తిరగరాయడం ఎవరికీ సాధ్యం కాదు. అంతటి సీనియర్ నాయకుడు దేశంలోని ప్రతిపక్షాలకు కొంతైనా మార్గదర్శకంగా నిలవాలి. కేంద్రాన్ని ఒక్కమాట కూడా అనకుండా మహానాడును ముగించడం విచిత్రం. ఆరునెలలుగా వ్యవసాయ చట్టాలపై ఆందోళనలు సాగుతున్నాయి. కరోనా కల్లోలంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాలన్నీ ముసుగేశాయి. వీటన్నిటికీ బాధ్యత వహించాల్సింది కేంద్రమే. అయినా చంద్రబాబుకు జాతి ప్రయోజనాల కోణమే కనిపించడం పాక్షిక దృష్టికి నిదర్శనం. జాతి ప్రయోజనాలే కాదు, రాష్ట్ర ప్రయోజనాల కోసం కూడా మహానాడు కేంద్రంపై తీర్మానం చేసి ఉంటే బాగుండేదని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.కేంద్ర ప్రభుత్వం చాలా బలమైన వ్యవస్థగా ఉన్నప్పుడు మోడీ పై తెలుగుదేశం పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. చాలా పార్టీలను ఏకం చేసింది. రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందంటూ నినదించింది. కాంగ్రెసు పార్టీతో చంద్రబాబు చెట్టపట్టాలు వేసుకున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతే కేంద్రంలో చక్రం తిప్పవచ్చని కలలు కన్నారు. కలలు కల్లలయ్యాయి. రెట్టించిన మెజార్టీతో బీజేపీ అధికారంలోకి వచ్చింది. మరుసటి రోజు నుంచే చంద్రబాబు తన వాణి, బాణి మార్చేశారు. ఆంధ్రప్రదేశ్ విషయంలో గడచిన రెండేళ్లుగా కేంద్రం వైఖరిలో ఏమైనా మార్పులు వచ్చాయా? అవిశ్వాసం పెట్టిన నాటి పరిస్థితులే కొనసాగుతున్నాయి. ప్రత్యేక హోదా లేదు. అమరావతిపై ఉలుకూ పలుకు వినరాదు. పోలవరం నత్తనడక. విభజన చట్టం హామీల అమలు అంతంతమాత్రమే. కొత్తగా విశాఖ ఉక్కునూ అమ్మేస్తామంటున్నారు. ఇంత అస్తవ్యస్తంగా కేంద్రం వరిపాలిస్తుంటే , రాష్ట్రాన్ని అణగదొక్కేస్తుంటే మహానాడులో ఒక్కమాట మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేకపోవడాన్ని మించి ఆత్మవంచన మరొకటి ఉండదు. వైసీపీని విమర్శించడం తప్పులేదు. కానీ బీజేపీని, కేంద్రాన్ని వదిలిపెట్టేయడవే విశేషం. అయినా మోడీ, షాలు చంద్రబాబును దగ్గరికి రానీయడం లేదని ఒక రాష్ట్ర స్థాయి బీజేపీ నాయకుడు ఒకరు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో తమ పార్టీ ఎదుగుదలకు చంద్రబాబు నాయుడే ప్రధాన అడ్డంకి అని బీజేపీ నాయకులు భావిస్తున్నారు. పార్టీకి రాష్ట్రంలో క్రేజ్ ఏర్పడిన ప్రతి సందర్భంలోనూ పొత్తు పేరిట చంద్రబాబు నాయుడు దానిని ఎన్క్యాష్ చేసుకుని అధికారంలోకి వస్తున్నారనేది బీజేపీ అభిప్రాయం. అందువల్ల వైసీపీ, టీడీపీల్లో ఎవరు అధికారంలోకి వచ్చినా తమకు తేడా లేదనే కమల నాథులు చెబుతున్నారు. మోడీ, అమిత్ షాల హవా నడిచినంత కాలం చంద్రబాబు నాయుడి జాతి ప్రయోజనాల అస్త్రం, ఆహ్వానం పనిచేయకపోవచ్చు.

# నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

## కార్మికుల జీవితాలలో "వెలుగు నిండేనా"

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్



**ఆసిఫాబాద్ జిల్లా జూన్ 01, ప్రజాపాలన, ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కార్మికుల జీవితాలలో వెలుగు నిండేనా,? టిఆర్ఎస్ ప్రభుత్వం హంగామా, ఆర్భాటాలతో, సంబరాలు జరుగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా అల్లూరి లోకేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హంగు, ఆర్భాటాలతో, సంబరాలు జరుగుతుందని, తెలంగాణ సాధన కోసం అనేకమంది ప్రజలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగ, కార్మికులు, ముందు నిలబడి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు పోరాటాలు చేశారన్నారు. నిధులు నియామకాల సాధన కోసం తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందని, రాష్ట్రాన్ని సాధించుకున్న ఉద్యోగ, కార్మికుల, పరిస్థితులు, బతుకులలో మార్పులు, వచ్చి జీవితాలలో ఎలాంటి వెలుగులు కనబడడం లేదన్నారు.

నేడు జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, వాటికి కేటాయించిన నిధులు, అభివృద్ధి కోసం చేయవలసిన పనుల గురించి వివరణ ఇచ్చి నిధులు ప్రకటించారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, పార్ట్ టైం, వర్క్ బెస్ట్ ఉద్యోగులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లు, ఆశ, అంగన్వాడి, వైద్య రంగాలలో, పనిచేస్తున్న ఉద్యోగులు, మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులు, మధ్యాహ్న భోజన, ఉపాధి హామీ, పంచాయతీ మున్సిపాలిటీ ఆర్టీసీ కార్మికులకు, ఉద్యోగ భద్రత కనీస వేతనాలు రూ 21వేలు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్లను, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, సంఘతిత, అసంఘటిత, రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు పని దినాలు కల్పించాలని, అన్ని విధాలుగా కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని, తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. అవతరణ సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కు మెడికల్ కాలేజీ, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్, వృత్తి విద్యా కోర్సులకు సంబంధించిన కాలేజీలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కరోనాతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ 10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని, కరోనా వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్ర ప్రజలకు అందించాలని, రేషన్ షాపుల ద్వారా 18 రకాల నిత్యావసర వస్తువులను ఉచితంగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్లుగా మన రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరారు. ముందు వరుసలో నిలబడి కరోనా రోగులకు ప్రజలకు సేవలందిస్తూ చనిపోయిన వారికి రూ 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటన చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమస్యలను పరిష్కారం చేసినప్పుడే సంపూర్ణ తెలంగాణ, బంగారు తెలంగాణ, సాధ్యమవుతుందని, ఆకలి కేకలు లేని తెలంగాణలో అందరూ సుఖశాంతులతో ఉండాలంటే, ఇప్పటికైనా నిధులు, నియామకాలు, ఉద్యోగ భద్రతను, కల్పించాలని, కోరుకుంటున్నామన్నారు.

# గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ముఠా అరెస్ట్



**బెల్లంపల్లి జూన్ 1 ప్రజా పాలన ప్రతినిధి:** క్షుద్ర పూజలు చేస్తూ గుప్త నిధులు బయటకు తీయడానికి ప్రయత్నిస్తున్న నలుగురు యువకులను అరెస్టు చేసినట్లు రామగుండం టాస్క్ ఫోర్స్ సి ఐ ఎకె మహేందర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుప్తనిధుల తవ్వకాలు జరువుతున్నారని వక్కా సమాచారంతో తాళ్ల రెబ్బెన గ్రామ శివారు లోని నెన్నేల కన్నెపల్లి రహదారిలో అనుమానాస్పదంగా వెళ్తున్న ఆటోను తనిఖీ చేయగా గుప్తనిధుల కోసం సంచరిస్తున్న కొప్పర్తి ప్రశాంత్, రేగుంట నారాయణ, మహేష్, కోడి తిరుపతి, అనే నలుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు., మరో నిందితుడు బెల్లంపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న మల్లేష్ రారీ లో ఉన్నాడని వారిని విచారించగా ఆసిఫాబాద్ జిల్లా దయగాం మండలంలోని కొంచె వెల్లి మహేష్ అనే వ్యక్తి ఇంట్లో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరపడానికి వెళున్నట్టు చెప్పడం జరిగిందని గత కొంత కాలంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో త్రవ్వకాలు జరిపి నట్టు వారు చెప్పారని , వారి సెల్ ఫోన్ లోని ఫోటోలు వీడియోల సమాచారం ఆధారంగా కన్నే పెల్లి మండలం వెంకటాపూర్ అటవీ ప్రాంతంలో కూడా తవ్వకాలు జరిపినట్లు పేర్కొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఆ నలుగురు నిందితులను వారి వద్ద నుండి స్వాధీనపరుచుకున్న పూజా సామాగ్రి నిమ్మకాయలు సెల్ ఫోన్లు ఆటోను తదుపరి విచారణ నిమిత్తం స్థానిక పోలీసులకు అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు, ఈ దాడిలో రామగుండం టాస్క్ ఫోర్స్ సి ఐ మహేందర్, ఎస్సై లచ్చన్న, టాస్కోఫ్ఫర్స్ సిబ్బంది సంపత్కుమార్, శ్యాంసుందర్, సదానందం గౌడ్, వెంకటేష్, శ్రీనివాస్, భాస్కర్ గౌడ్, రాకేష్, ఓంకార్, పాల్గొన్నారని ఆయన తెలిపారు.

# సైబర్ క్రైమ్ సెక్షన్‌లపై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ఆసిఫాబాద్ జిల్లా, జూన్ 1 (ప్రజాపాలనప్రతినిధి) :** మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సఖి కేంద్రం ఆధ్వర్యంలో ప్రచురించిన గోడ ప్రతులను పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సైబర్ క్రైం కి సంబంధించిన విషయాలపై ప్రజలలో మరింత అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని, సంబంధిత సెక్షన్ ల వివరాలు విద్యార్థులు, మహిళలు, తెలుసుకునే విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు బహిరంగ ప్రదేశాలలో ఈ ప్రతులను ప్రచురించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి, సిడిపివో లు సాధన, విజయలక్ష్మి,సురేఖ, సఖి కేంద్ర నిర్వాహకులు సౌజన్య, సుమలత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో కరోనా వ్యాక్సిన్ సెంటర్‌లో సౌకర్యాలు కల్పించాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దుర్గం దినకర్



**ఆసిఫాబాద్ జిల్లా, జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లోని కరోనా వ్యాక్సింగ్ సెంటర్లో సౌకర్యాలు కల్పించాలని అధికారులపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుర్గం దినకర్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుర్గం దినకరన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా వ్యాక్సిన్ సెంటర్లో కరెంటు లేక సెకండ్ డోస్ వ్యాక్సిన్ తీసుకునేందుకు వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, అధికారులకు ముందు చూపు లేక పోవడం వలన వచ్చిన ప్రజలు పడిగాపులు కావాల్సి వస్తుంది అన్నారు. కనీసం వ్యాక్సిన్ వేయించుకోవడానికి వచ్చిన ప్రజలకు కనీసం త్రాగునీటి సౌకర్యం కూడా అధికారులు కల్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం జిల్లా ఆస్పత్రి ఐసోలేషన్ సెంటర్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేసి, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం కూడా జరిగిందన్నారు. అయినా అధికారుల పనితీరు మారలేదని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు, జిల్లా ప్రభుత్వఆసుపత్రిని తనిఖీ చేసి, అధికారులపై చర్యలు తీసుకోవాలని,సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# తల్లిదండ్రులను వేధిస్తే జైలుకే

### అడ్వకేట్ రాజలింగు మోతె



**మంచిర్యాల జిల్లా, జూన్01, ప్రజా పాలన ప్రతినిధి :** తల్లిదండ్రులను వేధించినా , వృద్యాప్యంలో వారిని పట్టించుకోకుండా వ్యవహరిస్తే జైలు ఊచలు లెక్కించడం కాయం అని న్యాయవాది, సర్వెంట్స్ ఆఫ్ ది పీపుల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రాజలింగు మోతె పేర్కొన్నారు. తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రజాపాలన తో ఆయన మాట్లాడారు. తమ పిల్లలు ఉన్నతంగా జీవించాలనే ఉద్దేశ్యంతో రెక్కలు ముక్కలు చేసుకుని ,పిల్లల చదువు,అభివృద్ధి, వివాహం మొదలైన వాటికోసం వారి జీవితాన్నే త్యాగం చేస్తున్నారని అన్నారు. ఇంత త్యాగం చేసి, తీరా వృధ్యాపం వచ్చేసరి కి వారి పిల్లలు వారిని పట్టించుకోక పోవడం వల్ల వారు దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. కొందరు అనాధ వృద్ధాశ్రమాలకు పంపిస్తున్నారని అన్నారు. నిల్వ నీడ లేకుండా రోడ్డుపాలు చేస్తున్న కొడుకులు కూడా ఉన్నారన్నారు. వయోవృద్ధుల సంరక్షణ, పోషణ బాధ్యత విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చట్టాల ను తీసుకొచ్చిందన్నారు. 57 సంవత్సరాలు దాటిన వారు సీనియర్ సిటిజన్ గా ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని పేర్కొన్నారు.,2007 చట్టానికి చేసిన సవరణ ప్రకారం కొడుకులు మాత్రమే కాకుండా కూతుళ్ళు, అల్లుళ్లు,కోడళ్లు ,మైనారిటీ తీరిన మనుమలు, మనుమరాళ్లు కూడా వారి బాధ్యత స్వీకరించాల్సి ఉంటుందన్నారు. వారికి ఆహారం, దుస్తులు, నివాసం, మందుల ఖర్చులు భరించడం చేయాలన్నారు. లేని పక్షంలో రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వయోవృద్ధుల పిర్యాదులు స్వీకరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లలో ఏఎస్ఐ స్థాయి ఆఫీసర్ ని ప్రత్యేక అధికారి గా నియమించారని అన్నారు. తల్లిదండ్రుల ను నిర్లక్ష్యం చేసినా, వారి పట్ల అనుచితంగా ప్రవర్తించినా వారికి 6 నెలల నుంచి గరిష్టంగా 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. రూ.10 వేల వరకు జరిమానా విధించే అవకాశం కూడా ఉందన్నారు.ఆలనా పాలనా చూసుకునే వారు లేని వయోవృద్ధుల సంరక్షణ బాధ్యత ప్రభుత్వ మే తీసు కోవాలన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎంపీపీ



**బెల్లంపల్లి, జూన్ 1 ప్రజాపాలన ప్రతినిధి :** బెల్లంపల్లి మండలానికి చెందిన 54 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించినట్లు ఎంపీపీ గోమాస శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నాడు చెక్కుల పంపిణీ అనంతరం మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి చెక్కులు కొంతమందికి మాత్రమే వచ్చాయని మరికొంతమందికి రావాల్సి ఉన్నాయని ప్రతి ఒక్కరికి సిఫారసు చేసి పంపించామని అవి రాగానే అందరికీ అందజేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్ మండల ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం

### రాష్ట్ర కమిటీలో జిల్లా వాసులు ముగ్గురికి చోటు



**ఆసిఫాబాద్ జిల్లా, జూన్ 1 (ప్రజాపాలనప్రతినిధి) :** విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంగం రాష్ట్ర కమిటీలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాసులకు చోటు లభించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీని ప్రకటించారు. ఇందులో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గాడి పెల్లి గోవర్ధన చారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, శ్రీమంతుల వేణుగోపాల్ చారి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా, తంగళ్ళపల్లి చంద్రశేఖర్ చారి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గా, నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు, భాస్కరాచారి, బట్టు పెల్లి అశోక్ చారి, మండల అధ్యక్షుడు రాధాకృష్ణ చారి, కోశాధికారి తూమోజు సురేష్ చారి, లు తదితరులు అభినందించారు.

# వయోవృద్ధుల సహాయార్థం ప్రత్యేక టోలీ హెల్ప్

### జిల్లా కలెక్టర్ భారతి హొలికేరి



**మంచిర్యాల జిల్లా, జూన్01, ప్రజా పాలన ప్రతినిధి :** జిల్లాలో వయోవృద్ధుల సహాయార్థం ప్రత్యేక టోల్ఫ్ హెల్ప్ లైన్ 14567 ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో గోడప్రతులు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ రెండవ దశలో వ్యాపిస్తున్న కరోనా వైరస్ విషయంలో వయోవృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలని, రోగనిరోధక శక్తి పెంచుకొనుటకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కొవిడ్ టీకా తీసుకోవాలని తెలిపారు. 60 సంలు పైబడి శ్వాసకోశ, కాలేయ, నరాల సంబంధిత వ్యాధులు, హృద్రోగం, మూత్రపిండ వ్యాధి, మధుమేహం, రక్తపోటు, కాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇంట్లోనే ఉండాలని, అవసరమైతే మీటర్ దూరాన్ని పాటిస్తూ మాట్లాడాలని, సమూహాలకు దూరంగా ఉండాలని, తాకే వస్తువులను తరుచుగా శుభ్రం చేసుకోవాలని, తుమ్మినమ్ముడు, దగ్గినప్పుడు చేతిరుమాలు నోటికి అడ్డంగా పెట్టుకోవాలని, పౌష్టికాహారం తీసుకుంటూ ప్రశాంతంగా ఉండాలని, వైరస్ వ్యాధి లక్షణాలు కలిగిన వారికి దూరంగా ఉండాలని తెలిపారు. ఒళ్ళు నొప్పులు ఉన్నా లేకున్నా జ్వరం ఉన్నప్పుడు, ఏదైనా వ్యాధి మొదటి సంకేతాలు ఉన్నప్పుడు, యెడతెగని దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. ఆకలి లేకపోవడం వంటి సమస్యలకు ప్రత్యేక టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 104, మానసిక రుగ్మతలో బాధపడుతున్నా, తెలిసిన వారిని గుర్తించలేక పోవడం వంటి కారణాలకు ప్రత్యేక టోలీ హెల్ప్ లైన్ 080461 10007లో సంప్రదించాలని తెలిపారు. వయోవృద్ధుల సహాయార్థం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ సంక్షేమ అధికారి ఉమాదేవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 2, జూన్ 2021

# ప్రగతి సుమాలు, సంక్షేమ ఫలాలు

తెలంగాణ ఉద్యమానికి ఆయువుపట్టు నీళ్లు, నిధులు, నియామకాల నినాదమే. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న నాడే తెలంగాణ ప్రజలకు అన్ని రంగాల్లో న్యాయం జరుగుతుందని కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్యమ నేతగా ఉన్నపుడే చెప్పారు. స్వరాష్ట్రం సిద్ధించి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టాక కేసీఆర్ స్పష్టమైన కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన 2014 జూన్ నుంచి 2021 జూన్ వరకు ఏడేండ్ల కాలంలో టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని, సంక్షోభ సమయాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం ఆపకుండా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూస్తే, ఆ విషయం మనకు కండ్లకు కట్టినట్లు కనిపిస్తుంది.

తెలంగాణ రాష్ట్ర జనాభాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. విద్యాపరంగా, సామాజికంగా వెనుకబడిన ఈ వర్గాల్లో సహజంగానే పేదరికం అధికం. వీరంతా రోజువారీ పనులు చేసుకుని కడుపు నింపుకొనే వారే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగునీటి వసతి లేక వ్యవసాయరంగం పూర్తిగా కుదేలైపోవడంతో రైతులు కూడా పేదరికం అనుభవించాల్సిన దుస్థితి ఉండేది. కనీసం రోజుకు రెండు పూటలా అన్నం కూడా తినలేని దుర్భర పరిస్థితులను పేదలు అనుభవించేవారు. ఇక్కడ రోజూ ఆకలిచావులే. తెలంగాణ ఏర్పడే నాటికి ఇలాంటి దయనీయ పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఆకలిచావులనేవి ఉండకూడదని, పూర్తి జీవన భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు సంకల్పించారు. అందుకే, దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ.40 వేల కోట్లతో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది. ఈ పథకాలతో పేదలకు జీవన భద్రత ఏర్పడింది. వారు పస్తులుండాల్సిన పరిస్థితి తప్పింది. అతి తక్కువ సమయంలోనే దేశంలో మరెవ్వరూ అమలు చేయనన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, తెలంగాణ రాష్ట్రం సంక్షేమంలో స్వర్ణయుగం సృష్టించింది. ఉమ్మడి రాష్ట్రంలో భాగంగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న నాటి తెలంగాణ ప్రాంతానికి, అన్ని రంగాల్లో అనూహ్య అభివృద్ధిని సాధించి, అన్ని రాష్ట్రాలకూ దిక్సూచిగా మారిన నేటి తెలంగాణకు నక్కకూ, నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. అప్పుడు కరెంటు కోతలు, కాలిపోయే మోటార్లు, విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక, బావుల దగ్గరే రైతులు నిద్రించే దుస్థితి ఉండేది. నేడు 24 గంటలూ రైతుల వ్యవసాయ పంపుసెట్లకు ఉచితంగా నాణ్యమైన కరెంటు అందిస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.

ఆనాడు ప్రాజెక్టులన్నీ సర్వేలకే పరిమితమై, భూములన్నీ నీరందక బీడులుగా మారి పడావు పడితే, నేడు ప్రాజెక్టులు దాదాపు పూర్తవుతూ మారుమూల చివరి భూములకూ నీరందిస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఆకలిచావులు, ఆత్మహత్యలు నిత్యకృత్యమైతే, నేడు తెలంగాణలో అవి మచ్చుకైనా కానరావడం లేదు. అప్పుడు వ్యవసాయం దండుగ అని ఆనాటి పాలకులు అంటే నేడు పండుగగా మార్చి చూపారు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు. రైతులు నాడు లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు పండించగలిగితే, నేడు కోటికి పైగా ఎకరాల్లో రెండు పంటలూ పండిస్తున్నారు. పరిపాలనా సంస్కరణలు లేక ఉమ్మడి పాలనలో జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిరావడం దూరభారం అయితే, ఇపుడు పెరిగిన జిల్లాలతో పరిపాలనా విభాగాలన్నీ ప్రజలకు చేరువయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు తెలంగాణను కల్లోల ప్రాంతంగా మారిస్తే, స్వరాష్ట్రంలో తెలంగాణ శాంతిభద్రతలకు కేరాఫ్ అడ్రన్‌గా, ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచింది. అప్పుడు అడవుల నరికివేతతో ఎడారి వాతావరణం కనిపిస్తే, ఇప్పుడు తెలంగాణ నేలంతా పచ్చదనం అలుముకున్నది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో వందల పరిశ్రమలు మూతపడితే, ఇప్పుడు ప్రభుత్వ అనుకూల విధానాలతో వేలాది పరిశ్రమలు తరలివస్తున్నాయి. అప్పుడు నిత్య కర్ఫ్యూలతో మన రాజధాని ఆగమయితే, ఇప్పుడు తెలంగాణలో శాంతియుత సహజీవనం సాగుతున్నది.

దేశంలో తెలంగాణ రాష్ట్రం ఎన్నో అంశాల్లో నంబర్ వన్ స్థానంలో ఉన్నది. సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే అగ్ర స్థానంలో ఉంది. విద్యుత్ సరఫరా విషయంలో కూడా అంతే. తలసరి విద్యుత్ వినియోగంలో అత్యధిక వృద్ధి రేటు సాధించింది. విద్యుత్ వినియోగం కూడా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ సగటుకన్నా అధికంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలకు 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నది. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా నిలిచింది. మిషన్ భగీరథ పథకం ద్వారా 100 శాతం ఇళ్లకు నల్లాల ద్వారా నీరందిస్తూ మంచినీటి సరఫరాలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో నిలిచింది. గ్రామీణాభివృద్ధిలో కూడా అగ్రస్థానంలో నిలిచింది. అన్ని గ్రామాల్లో నర్సరీలు, డంపు యార్డులు, శ్మశాన వాటికలు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే, అన్ని గ్రామాలకు ట్రాక్టర్లు, ట్యాంకర్లు కూడా సమకూర్చడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రుల సేవల్లో కూడా తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. అత్యుత్తమ సేవలందిస్తున్న మొదటి మూడు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని నీతి ఆయోగ్ ప్రకటించింది. ప్రపంచంలోనే నివాస యోగ్యమైన నగరాల్లో హైదరాబాద్ నంబర్ -1 అని జెఎల్‌ఎల్ ప్రకటించింది. ఐటి ఎగుమతుల వృద్ధిరేటులో నంబర్ వన్ స్థానంలో నిలిచింది. 17 శాతం వృద్ధిరేటుతో 1 లక్షా 10 వేలకు పైగా విలువైన ఎగుమతులు జరిగాయి. సుస్థిర అభివృద్ధి సాధిస్తున్న మొదటి మూడు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని నీతి ఆయోగ్ ప్రకటించింది. సిసి కెమెరాల వినియోగం, నేరాల నియంత్రణలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉన్నది. దేశంలోని మొత్తం సీసీ కెమెరాల్లో దాదాపు రెండువంతులు అంటే, తెలంగాణలో 6 లక్షల కెమెరాలున్నాయి. తద్వారా నేరాల నియంతిస్తున్నారు.

నీటి పారుదల రంగంలో తెలంగాణ అగ్రస్థానంలోనే ఉన్నది. అతి భారీ బహుళ దశల ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరంను కేవలం మూడేళ్లలోనే పూర్తి చేసి, ఉత్తర తెలంగాణ జిల్లాలను సస్యశ్యామలం చేసింది. మిషన్ కాకతీయ ద్వారా చిన్ననీటి వనరులు, చెరువుల పునరుద్ధరణకు, అభివృద్ధికి అత్యధిక కృషి చేసిన రాష్ట్రం తెలంగాణఅని నీతి ఆయోగ్ ప్రకటించింది.

రైతులకు పెట్టుబడి సాయం అందించే విషయంలో కూడా తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. రైతుకు పంట పెట్టుబడి అందించేందుకు రెండు పంటలకూ కలిపి ఒక్కో ఎకరానికి 10 వేల ఆర్థిక సాయం అందిస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. భారీ స్థాయిలో భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలిచ్చింది. ఆడపిల్ల పెళ్ళికి ఒక్కొక్కరికి రూ. లక్షా 116 చొప్పున ఎక్కువ సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

ఇతర వర్గాల సంక్షేమం విషయంలో కూడా తెలంగాణ ముందున్నది. జర్నలిస్టులకు రూ.60 కోట్లు, న్యాయవాదులకు రూ.100 కోట్లు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్%--% ప్రతీ ఏటా 100 కోట్లు అందజేస్తున్నది. రాష్ట్రంలో అత్యధికంగా 959 రెసిడెన్షియల్ స్కూళ్ల ద్వారా విద్యాబోధన అందుతున్నది. డబుల్ బెడ్రూం ఇండ్ల ద్వారా పేదలకు గూడు కల్పిస్తున్నది. తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా పచ్చదనం పెంచడంలో ముందున్నది. విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ ద్వారా ఒక్కొక్కరికి 20 లక్షల చొప్పున సాయం అందిస్తున్నది.

కులవృత్తులకు చేయూతలో భాగంగా గొల్ల కుర్మలకు 77 లక్షల గొర్రెల పంపిణీ చేసింది. చేపలు, రొయ్యలను రాష్ట్రంలోని నీటివనరుల్లో పెంచి బెస్త, ముదిరాజ్, గంగపుత్రులకు జీవనోపాధి కల్పిస్తున్నది. చేనేత కార్మికులకు ఎక్కువ సాయం అందిస్తూనే నూలు, రంగులు, రసాయనాలపై 50 శాతం సబ్సిడీ ఇస్తున్నది. ప్రమాదానికి గురైన సందర్భంలో గీత, మత్స్యకారుల ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల సాయం అందిస్తున్నది. ప్రకృతి వైపరీత్యాల మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు సాయం, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.6 లక్షల సాయం అందిస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.

అత్యంత వెనుకబడిన (ఎంబిసి) కులాల అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించింది తెలంగాణ ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీలకు ఎక్కువ కరెంటు సబ్సిడీలు అందజేస్తున్నది. 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కూడా అందిస్తున్నది. సెలూన్లు, లాండ్రీలకు కూడా దీన్ని విస్తరించింది. మైక్రో ఇరిగేషన్‌కు 80 నుంచి వంద శాతం వరకు సబ్సిడీ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ. గర్భిణీలకు కేసీఆర్ కిట్స్ ద్వారా రూ.15వేల వరకు సాయం అందిస్తున్నది. అతి భారీ ఐ స్క్రీనింగ్ డ్రైవ్ కంటి వెలుగులో 1 కోటి 54 లక్షల మందికి పరీక్షలు చేయడమేగాక, అవసరమైన వారికి కండ్లద్దాలు, సమకూర్చి, మరొకొందరికి ఆపరేషన్లు కూడా చేయించి అన్ని రాష్ట్రాల ప్రశంసలందుకున్నది తెలంగాణ.

సింగరేణి బొగ్గుగని కార్మికులకు లాభాల్లో 28 శాతం వాటా ఇస్తూ, ఆర్టీసీ కార్మికులకు, ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 58 నుంచి 61 ఏళ్లకు పెంచింది ప్రభుత్వం. ఉమ్మడి రాష్ట్రంలో తక్కువ వేతనాలున్న హోంగార్డుల వేతనాలు పెంచి, ప్రతి ఏటా రూ.1 వెయ్యి చొప్పున పెంచుతున్నది. దీంతో ఇపుడు రూ. 23 వేల వరకు వేతనం అందుతోంది. తక్కువ సమయంలో ఎక్కువ పరిపాలనా సంస్కరణలు చేపట్టిన తెలంగాణలో కొత్త జిల్లాలు, డివిజన్లు, మండలాలు, మున్సిపాలిటీలు, గ్రామాలు ఏర్పాటై ప్రజలకు ప్రభుత్వ పాలన అందుబాటులోకి వచ్చింది.

అదేవిధంగా చిన్న ఉద్యోగులకు జీతాలు భారీగా పెంచిన ప్రభుత్వం, వారి కుటుంబాలను ఆదుకున్నది. అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, వి.ఆర్.ఏ.లు, వి.ఏ.ఓ. లు, కాంట్రాక్టు ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఉపాధి హామీ పథకం ఉద్యోగులు, ఆశావర్కర్లు తదితరుల వేతనాలను దేశమంతటా పరిశీలిస్తే తెలంగాణలోనే ఎక్కువగా ఉన్నాయనడంలో సందేహం లేదు. ఇక అత్యధిక నియోజకవర్గ అభివద్ధి నిధులు కేటాయిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి రూ.3 కోట్ల నిధుల చొప్పున అందుతున్నాయి. ఇలా ఏడేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, నిధుల లోటు లేకుండా పనులు జరిపిస్తూనే, వాటిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అభివృద్ధిలో దూసుకుపోతుందనడంలో అతిశయోక్తి లేదు.

## బంగారు తెలంగాణ

ఎందరో వీరుల ప్రాణాల త్యాగమై
ఎందరో మేధావుల ఆలోచనల
ఫలితమై
ఎందరో యువకుల బలిదానమై
కోట్ల కొలది ప్రజల కోరిక
తీర్చుటకై
ఎన్నెన్నో సంఘర్షణలు
అధిగమించింది
మనం కలలు గన్న తెలంగాణ
వచ్చేసింది
కోరుకున్న తెలంగాణ మనకు
సిద్ధించింది
కొంగు బంగారమై ఆవిర్భవించింది
యువశక్తి కి ప్రతిఫలం
అందించుటకై
శ్రమ శక్తి కి తగుమూల్యం
చెల్లించుటకై
దారిమళ్ళే నిధులన్నీ
సమకూర్చుటకై
వృద్ధులకు చేయుతను
అందించుటకై
రైతులకు ఆపన్నహస్తం
అందించుటకై
నిరుపేదలకు నిత్యం అండగా
నిలుచుటకై
జలాశయాలు ఎన్నింటినో
నిర్మించింది
గోదావరి,కృష్ణ జలాలతో
నింపేసింది
కాల్వలు ఎన్నింటినో
త్రవ్వించింది
పచ్చని పైరులకై జలాలను
అందించింది
పసిడి పంటలు ఎన్నో పండించింది
బంగారు తెలంగాణ మై
విలసిల్లింది..!!

**(తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా)**


**యం.తారాసింగ్,**

# బంధాలను దూరంచేస్తూ భయపెడుతున్న కరోనా !

సమాజంలో కుల,మతాలకతీతంగా, ఆస్తులు,అంతస్తులకు విరుద్ధంగా,ఎవరెలా బ్రతికిన “ కాకిపిల్ల కాకికి ముద్దు”అన్నట్లుగా,ఎవరికి వారు,వారికి ఉన్నరీతిలో వారిపిల్లలను అల్లారుముద్దుగా పెంచుకుంటూ,ప్రేమ,ఆప్యాయతలు పంచుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు.కుటుంబంలో ఎవరికి ఏమైనా,అందరికయినట్లు భావించి ఎంతో మనోవేదనకు గురవుతారన్న విషయం అందరికీ తెలిసిందే,అలాగే అన్ని కుటుంబాల్లో జరిగే సంగతే !కానీ కరోన సెకండ్ వేవ్ వచ్చినప్పటినుండి ఒకవ్యక్తికి పాజిటివ్ వచ్చిన కేవలం మూడురోజుల్లో ఎంతడబ్బు ఖర్చుపెట్టినా సైతం ప్రాణాలను కాపాడుకోలేక పోతున్నారు.

ఇక్కడ దురదృష్టకరమైన విషయం ఏమిటంటే మన రక్తసంబంధీకులకు కరోనా బారినపడి మరణిస్తే కనీసం ముట్టుకునే అవకాశాలు లేవు,మీదపడి తనివితీరా ఏడిచే అవకాశాలు అంతకంటే లేవు.ఇంకా కొందరు దావకానలో కరోనా బారినపడి చనిపోతే,బిల్లు కట్టే స్తోమతలేక,శవాన్ని సైతం అక్కడే వదిలేసి వస్తున్నారు.డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వని కొందరు వ్యక్తులు దావకానకయిన బిల్లులు చెల్లించి,అంబులెన్స్ ద్వారా శవాన్ని ఇంటికి చేర్చి ప్రైవేట్ వ్యక్తులచే ఖననం చేస్తున్నారు. ఈ తతంగం అంతా చూస్తుంటే సమాజంలో ఏంజరుగుతుందో అంతుబట్టకుండా పోతుంది.ఇలాంటి క్లిష్టతర పరిస్థితులలో ఏలాంటి శుభకార్యాలకు నోచుకోకుండా భౌతికదూరాలను పాటిస్తూ,సమస్య సద్దుమనేంత వరకు కొంత సహనంతో వేచిచూడకతప్పదు.ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ ఆసుపత్రులలో పరిస్థితులు ఎలా ఉన్నాయో వివిధ మాధ్యమాల ద్వారా అందరికి తెలుస్తూనే ఉన్నాయి.

కరోనాకు ఎవరు అతీతులు కాదని సాక్ష్యాత్తు మంత్రులు,ఎమ్మెల్యేలకు సోకితే,వారిలో కొందరు తమఇంట్లోనే



క్వారంటైన్ అవుతుంటే,మరికొందరు ప్రైవేటు ఆసుపత్రులలో లక్షలు ఖర్చుపెట్టి ట్రీట్మెంట్ తీసుకుంటున్న విషయాలు అందరికి సుపరిచితమే.అలాంటిది సాధారణ పేదప్రజలు ఎలాంటి జాగ్రత్తలు వహించాలో చెప్పకనే చెబుతున్నాయి.“ చేతులు కాలాక ఆకులు చుట్టుకుంటే ఎలాంటి ప్రతిఫలం ఉండదు”.చిన్న పిల్లలను,వృద్ధులను మరింత జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.దీనికితోడు బ్లాక్ ఫంగస్,వైట్ ఫంగస్ యెల్లో ఫంగస్ ఎన్నోరోగాలు ప్రజలను కలవరపెడుతున్నాయి. రాబోయే రోజుల్లో వర్షాకాలం ఆరంభమై ఈగలు,దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశమున్నది.సాధారణ వ్యాధులతో ఆసుపత్రులకు వెళ్ళిన అక్కడ ఎలాంటి పరిస్థితులు నెలకొనిఉంటాయో అందరికీ తెలిసిన విషయమే.అంతా మంచియే జరుగుతే ఎలాంటి సమస్య ఉత్పన్నం కాదు,కానీ అనుకోకుండా జరగరానిది జరిగితే తట్టుకోలేని విదంగా ఉంటుంది.ఈ మహమ్మారీ ఒకరికి సోకితే అంతటితో నరిపెట్టకోదు,ఒకరినుండి కుటుంబానికి,కుటుంబం నుండి ఇరుగుపొరుగు వారికీ,వారినుండి గ్రామానికి,అలా వ్యాప్తికి అడ్డుకట్ట వేసేంతవరకు అదుపులేకుండా విస్తరిస్తుంది.

దేశంలో జనసమూహంలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు,డాక్టర్లు,అధికారులు ఏవిధంగా ఈవ్యాధి బారిన పడుతున్నారో చూస్తూనే ఉన్నాము. అయినప్పటికీ తమ ప్రాణాలను తాకట్టు పెట్టి, ప్రభుత్వపరంగా ప్రజలను కాపాడే పనిచేస్తున్నారనడంలో నిజంలేకపోలేదు.అజాగ్రత్త వల్ల ఒక కుటుంబం ఈ వ్యాధిబారినపడి, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం తీసుకున్నా,ఒకరినొకరు చూసుకోలేక చెల్లాచెదురై మానసికక్షోభను అనుభవించాల్సి వస్తుంది.కావున ఈవైరస్ కనుమరుగయ్యేంత వరకు ఎవరికివారు జాగ్రత్త పడకతప్పని పరిస్థితి దాపురించిందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

మనదగ్గర హైదరాబాద్ లో ఎక్కువకేసులు నమోదవుతున్నప్పటికీ, కట్టడికి పూనుకోకుంటే క్రమంగా అదివ్యాప్తి చెందితే తీవ్ర గడ్డుపరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇప్పటికైనా రాష్ట్రంలోనున్న యావత్తు ప్రజానీకం కరోనా ముప్పుబారిన పడకుండా ఉండాలంటే దానికితగిన జాగ్రత్తలు తీసుకువడంలో ఎవరికివారు గట్టిగా పూనుకోని,తెలియనివారికి,అశ్రద్ధ వహించేవారిని మందలిస్తూ,సర్దిచెబుతూ తమప్రాణాలను కాపాడుకోవడానికి ప్రయత్నించాలి.

కరోనా నేర్పిన గుణపాఠాలను పరిశీలిస్తే . . .

? ప్రపంచం సర్వనాశనం కావాలంటే అణుబాంబులు,సాంకేతిక,శాస్త్రీయ పరిజ్ఞానం అవసరం లేదు.ఇలాంటి చిన్న సూక్ష్మజీవి వలనకూడా రావచ్చు.

? నిజాయితీగానైనా,అవినీతికి పాల్పడైన ఎంత డబ్బు సంపాదించిన కొన్నిసార్లు మనల్ని కాపాడలేదు.ఇలాంటి చావులువస్తే తనన్నవాళ్ళు కూడా రాలేనిపరిస్థితి.

? కొన్ని దేశాలలో ఇలాంటి విపత్తుకర సందర్భాలలో జాతీయకరణ,స్వామ్యవాదం లాంటి చర్యలు తీసుకుంటే మరికొన్ని దేశాలు ఆదిశలో పయనించలేకపోవడం గమనించడం జరిగింది.

? ఇలాంటి సందర్భంలో ప్రజలకనుగుణంగా ఎన్ని హాస్పిటల్స్ ఉండాలి ? ఎంతమంది వైద్య సిబ్బంది అవసరం ? ప్రభుత్వాలు దేనికి ప్రాముఖ్యతనివ్వాలి ? అనే విషయాలను తెలియజేసింది .

? సామాజికసేవ యొక్క ప్రాధాన్యతను చెప్పకనే చెప్పింది .

? ఇలాంటి విపత్తుకర సమస్యల నుండి బయటపడాలంటే ఒక సగటు వ్యక్తి యొక్క బాధ్యతను తెలియజేసింది .

? అభివృద్ధి అనే నెపంతో ప్రభుత్వాలు చేపట్టే చర్యల ఫలితంగా ఎలాంటి సంఘటనలకు కారణమౌతుందో తెలుస్తుంది .

? ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చి ,2011 నాటికే 74 శాతం అక్షరాస్యత ఉంటే,ఇప్పటికది 80 శాతం దాటుతున్న సందర్భంలో సైతం,అల్పసంఖ్యాక వర్గం పాలిస్తూ,ఆధిపత్యం చెలాయిస్తుంటే,అధిక సంఖ్యాకవర్గం ఏమిచేయలేని పరిస్థితి దాపురిస్తుందంటే కారణాలు సైతం కొన్నింటిని అవగతం చేసింది.

? బాధ్యతాయుతంగా నడుచుకునే వ్యక్తులను శిక్షించే అధికారం పోలీసు యంత్రాంగాన్నికుంటే,పేదలు,ధనికుల మధ్య వారుచూపే తారతమ్యం తెలిసేటట్లు చేసింది.

? అభివృద్ధిలో భాగంగా నగరికరణగావించినప్పటికీ ఇలాంటి విపత్తుకర సమయంలో గ్రామాలలో కొనసాగించే మన ఆచార సాంప్రదాయాల వలన కలిగే లాభాలను ప్రత్యక్షంగా తెలియజేయడమేగాకుండా యావత్తు ప్రపంచానికి ఆదర్శంగా ప్రాయంగా నిలిచి సగటు భారతీయున్ని ఆలోచింపజేసింది.

? విపత్తుకర సందర్భాలలో మనుషులు నమ్మాల్సింది శాస్త్రీయతను అనినొక్కిచెప్పుతూ ,పూజలు ,పురస్కారాలు,స్వామీజీలు ఏమిచేయలేరని నిరూపించింది .

? వాయు,ధ్వని,జల కాలుష్యాలకు గల కారణాలను ప్రత్యక్షంగా తెలియజేస్తూ,తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసింది.

? మానవ సంబంధాలు,సహాయ సహకారాలు చేయడం,కుటుంబంతో గడుపుతే కలిగే ఆనందాలను పరిచయం చేసింది.

? చివరికి మనిషియొక్క ఆలోచన విధానాన్ని విభిన్న కోణాలలో దారితీయడానికి దోహదబడింది.

ఈ వైరస్ మూలంగా ప్రజలు ఎన్నోపాఠాలను నేర్చుకోవడానికి దోహదబడిందని చెప్పవచ్చు .

ముగింపు:

సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఉండాలంటే ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు పాటుపడుతూ,ఆరోగ్యకర వాతావరణాన్ని ఏర్పర్చుకుంటూ తమజీవనాన్ని కొనసాగించడానికి పూనుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ,దానికి తగినచర్యలు తీసుకుంటూ,అదేవిదంగా అధికసంఖ్యలో ప్రజలు ఈముప్పకు గురయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగానే తీసుకుంటూ,ఈ విపత్తుకర సమయం నుండి ప్రజల ప్రాణాలను కాపాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.అదేవిదంగా గత రెండు సంవత్సరాల నుండి ఆర్థికభారంతో అతలాకుతలం అవుతున్న ప్రజలగురించి సహృదయంతో ఆలోచించి,ఆదుకోవడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేయాలనీ ఆశిద్దాం .

**డా.పోలం సైదులు ముదిరాజ్,**
**9441930361.**

# కొత్తగూడెంనకు మెడికల్ కాలేజీ ప్రదాత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకి సత్కారం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి) : గత దశాబ్దాల కాలంగా కొత్తగూడెం మనకు చిరకాల స్వప్నంగా ఉన్నటువంటి మెడికల్ కాలేజీని తన అకుంఠిత దీక్షతో అవిరళ కృషితో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పలుమార్లు విజ్ఞప్తి చేసి కొత్తగూడెం నకు మెడికల్ కాలేజీ యొక్క ఆవశ్యకతను విశదీకరించి ముఖ్యమంత్రిని ఒప్పించి మెప్పించి మంజూరు చేయించిన ఘనత కొత్తగూడెం శాసన సభ్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావుగారి దేనని భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్ మరియు గౌరవ అధ్యక్షులు కూ సపాటి శ్రీనివాస్ లు ఉద్ఘాటించారు. 01 06 2021. నాడు భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ నాయకులు వనమాగారి స్వగృహానికి వెళ్లి కొత్తగూడెం వరకు మెడికల్ కాలేజీ మరియు నర్సింగ్ కాలేజీ ని మంజూరు చేయించినందుకు శ్రీ వన మాను పూలమాలలు బొకేలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మద్దెల కూసపాటి మాట్లాడుతూ గిరిజన ప్రాంతం పారిశ్రామిక ప్రాంతం అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు మెడికల్ కాలేజీ మంజూరి గొప్ప వరం అని దీనివలన గిరిజన వర్గాలు బడుగు బలహీన వర్గాల పేద వర్గాలకు వైద్య విద్య అందుబాటులో ఉంటుందని ఇక్కడి విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి ఎంతో వ్యయప్రయాసలకోర్చి వైద్య విద్యను అభ్యసించే ప్రయాసము మాని ఇక్కడే వైద్య విద్యను అభ్యసించడం వలన ఇక్కడి డాక్టర్లు గా తయారై ఈ ప్రాంతానికే వైద్య సేవలు అందించడం వలన వైద్య సేవలు ఎండమావిగా ఉన్నటువంటి రిమోట్ కు గ్రామాలలో వైద్యం అందుబాటులో ఉంటుందని వారు ఆనందం వ్యక్తం చేశారు

**అంతేగాక సింగరేణి గనులు కేటీపీఎస్**

బి టి పి ఎస్ భద్రాచలం పేపర్ బోర్డ్ స్పాంజ్ ఐరన్ హెవీ వాటర్ ప్లాంట్ నవభారత్ తదితర పరిశ్రమలు విరాజిల్లుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పడితే ఇది ఒక పారిశ్రామిక హబ్ గా విలసిల్లుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేసన్తా కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న అపర భగీరధుడు అభివృద్ధి సాధకుడు శ్రీ వర్మ గారికి వారు హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనములు తెలియజేసినారు. వనమా గారిని సత్కరించి అభినందించిన వారిలో మద్దెల మరియు కూ సపాటి తో పాటు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు సలహాదారులు కోలపూడి ధర్మరాజు దిశా కమిటీ సభ్యులు గిద్ల పరం జ్యోతి రావు సంఘలి లినాయకులు టీ ధనరాజు ఉప సర్పంచ్ దుర్గేష్ నేరెళ్ల రమేష్ మద్దెల ఆదర్శ్ మనోహర్ తదితరులు ఉన్నారు.

# లెనిన్ నగర్ ప్రాంతాలను పర్యవేక్షించిన మంత్రి



**బాలపూర్, ప్రజా పాలన ప్రతినిధి :** నిన్న కొద్దిపాటి కురిసినట్టువంటి వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ అతలాకుతలం అవుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అక్కడ ఉన్న ట్రంక్ లైన్ పనులు తొందరగా పూర్తి కావాలని అధికారులకు ఆదేశించారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్ ప్రశాంతి నగర్ లో ప్రజలు ఎంతో ఇబ్బంది పడడంతో ఆ విషయం స్థానిక శాసన సభ్యురాలు విద్యశాఖ మంత్రిసబితా ఇంద్రా రెడ్డి కు తెలియజేశారు. వెంటనే ఆమె సోమవారం నాడు ఉదయం ప్రశాంతి నగర్ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించడ, సమస్యను గుర్తించి వెంటనే అక్కడ టర్నాల్ ఏర్పాటుకు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి అలాగే సిద్ధల లావణ్య బీరప్ప, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్,వేముల నరసింహ్మా ,సిద్ధాల బీరప్ప. జ్యోతి కిషోర్, ఇంద్రావత్ రవి నాయక్. ధన లక్ష్మి రాజకుమార్. ప్రమీల యాదగిరి. రాజు విజయలక్ష్మి .అరుణ ప్రభాకర్ రెడ్డి. ముద్ద పవన్ కుమార్ .అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్, మా దారి రమేష్,అలాగే మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు , డీ ఇ సత్యనారాయణ , ఏ ఇ కృష్ణయ్య, స్థానిక కార్పొరేటర్ సౌందర్య విజయ్ , టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళామణులు పాల్గొన్నారు.

# వైకుంఠధామంను పరిశీలించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**బాలపూర్, ప్రజా పాలన ప్రతినిధి :** మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, వర్షాకాలం వస్తున్న సందర్భంగా ట్రంక్ లైన్ పనులు వైకుంఠధామం మొన్న కురిసిన వర్షాలకు పూర్తిగా నిండిపోయి అతలాకుతలం కావడంతో అక్కడున్న వసతులను పరిశీలించారు. అన్ని పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్లాల్ చౌవాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, కార్పొరేషన్ అధికారులు మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిద్లల లావణ్య, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 12 వ డివిజన్‌లో అభివృద్ధి పనులు



**బాలపూర్, ప్రజా పాలన ప్రతినిధి** : మంత్రి అండ దండాలు ఎల్లవేళల ఉండాలని 12వ డివిజన్ కార్పొరేటర్ కోరారు. మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్ కాలనీకి ఎన్నో రోజుల నుండి అవుట్లెట్ లేక బాధ పడుతున్నటువంటి సమస్యను తీర్చినటువంటి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని, లక్ష్మీ నగర్ కాలనీవాసులు, స్థానిక కార్పొరేటర్ మర్యాద పూర్వకంగా తన నివాసంలో కలిసి సంతోషంతో మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బృందావన్ కాలనీ వాసులు, లక్ష్మీ నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై అశోక్ రెడ్డి చేతుల మీదుగా నిత్యావసర సరుకుల పంపిణీ



**పాలేరు జూన్1 (ప్రజాపాలన ప్రతినిధి) :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వేముల హజరత్తయ్య, నేలకొండపల్లి ఎస్సై జీ.అశోక్ రెడ్డి జన్మదిన సందర్భంగా చందమామ ఫౌండేషన్ సభ్యులకు బియ్యం, నిత్యవసర సరుకులను వితరణగా అందించారు. ప్రతి రోజు 150 మంది కోవిడ్ పేషంట్ల కు భోజనం, ఫ్రూట్స్, డ్రై ఫ్రూట్స్ అందిస్తున్న చందమామ ఫౌండేషన్ వారి సేవలను గుర్తించి వాసవి క్లబ్ గవర్నర్ రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో ఎస్సై జీ. అశోర్రెడ్డి చేతుల మీదుగా అందించారు. 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకుల ను పౌండేషన్ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో దాతలు కొత్త రమేష్. తెల్లాకుల వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్. ఈవో రామ నరేష్. గ్రామ పెద్దలు. వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ దోసపాటి శేఖర్, పీ.వీ.నాగిరెడ్డి. జెర్రిపోతుల అంజని. కడియాల నగేష్, షరాబు పవన్. చందమాదు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# నకిలీ విత్తనాలు,నకిలీ పురుగులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై విజయకృష్ణ



**గుమ్మడిదల, ప్రజాపాలన ప్రతినిధి** : మండలంలో నకిలీ విత్తనాలను, అలాగే నకిలీ పురుగుల మందులను రైతులకు అమ్మిన వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ,అలాంటి వ్యక్తులపై పిడి యాక్ట్ కేసులు పెట్టడం జరుగుతుందని సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల ఎస్సై విజయ్ కృష్ణ అన్నారు. గుమ్మడిదల లోని పలు విత్తనాల, ఫర్టిలైజర్ల దుకాణాలను ఎస్సై పరిశీలించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రతి రైతు విత్తనాలను వ్యవసాయ శాఖ నుండి అనుమతి పొందిన డీలర్ వద్దనే కొనాలని. నకిలీ విత్తనాలను అమ్మే వ్యక్తుల గురించి ఎవరికైనా తెలిసినట్లైతే మాకు సమాచారం ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిని ప్రోత్సహించిన పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయబడతాయని తెలియజేశారు. అంతేకాకుండా రెండు మూడు రోజుల్లో రైతులు, వ్యవసాయ అధికారులు డీలర్లతో పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

# మాస్కులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి



**గుమ్మడిదల, ప్రజాపాలన ప్రతినిధి :** గ్రామ పంచాయితీ కార్యాలయంలో క్లారియంట్ ఇండియా లిమిటెడ్ బొంతపల్లి వారి సహకారంతో సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి, గ్రామస్తులకు మాస్కులు పంపిణీ చేశారు. గ్రామ కార్యదర్శి దేవేందర్ గౌడ్,వార్డు సభ్యులు కాలకంటి రవీందర్ రెడ్డి,ఆకుల సత్యనారాయణ పాల్గొన్నారు .

# ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం




**సంగారెడ్డి జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి :** జిన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం లో చేరేందుకు పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ నాగరాణి ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి సంవత్సరనికి గాను జిన్నారం ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైయ్యాయని, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# పల్లెల్లో పర్యటించిన బట్టి



**ఖమ్మం జూన్ 1( ప్రజాపాలన.ప్రతినిధి) :** ఎర్రుపాలెం మండలం లోని పలు ప్రాంతాల్లో మంగళవారం సీఎల్పీ లీడర్ బట్టి విక్రమార్క పర్యటించారు.కరోన వైరస్ ఉధృతి పెరిగినందున బాధితులు ఎదుర్కొనే ఇబ్బందులు.ఆసుపత్రులు అందిస్తున్న వైద్య సేవల తీరును స్వయంగా తెలుసుకొనేందుకు బట్టి పర్యటించారు. మండలంలోని పెద్దగోపవరం, వెంకటాపురం, భీమవరం, గుంటుపల్లిగోపవరం లో పర్యటించి కరోనా బాధితులను పరామర్శించారు,పెద్దగోపవరం శీలం రుక్మాంగధర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు.కరోన కు భయపడాల్సిన పనిలేదని ధైర్యంగా ఉండాలన్నారు. గుంటుపల్లిగోపవరం లో రైతులు విద్యుత్ కనెక్షన్లు, పొలాల్లో మట్టి తొలుకొనుట ఇతర పలు సమస్యలు బట్టి దృష్టికి తీసుకెళ్లారు. సంబందిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.బట్టి పర్యటన లో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి,నాయకులు తల్లపురెడ్డి నాగిరెడ్డి,బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,ఏ వి కృష్ణారావు,శీలం నర్సిరెడ్డి, దేవరకొండ శ్రీను,సామినేని హనుమంతరావు,భుసిపల్లి వెంకటరెడ్డి,కోట కృష్ణయ్య,రాజీవ్ గాంధీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్ప్రైడర్ వ్యాక్సినేషన్ సెంటర్స్ పరిశీలన



**శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి 105 డివిజన్ లో తలపెట్టిన సూపర్ స్ప్రైడర్ వ్యాక్సినేషన్ సెంటర్లు, గచ్చిబౌలిలేని సంధ్యా కన్వెన్షన్ హాల్ , హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం టి. కాలనీ సెంటర్లను రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు రవి కుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి, స్థానిక నియోజకవర్గ నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు రవి కుమార్ యాదవ్ వ్యాక్సినేషన్ సెంటర్ పర్యవేక్షకులు స్వామి, డిప్యూటీ కమీషనర్ వెంకన్నలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెంటర్లో రోజుకు సుమారు “850” వరకు వ్యాక్సిన్ డోసులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేసారు. వారు మాట్లాడుతూ సూపర్ స్ప్రైడర్ వ్యాక్సిన్ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే వ్యాక్సిన్ అందరికీ అందే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, మేడ్చల్ జిల్లా బిజెపి సెక్రెటరీ విజిత్ వర్మ, సీనియర్ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, అరవింద్ యాదవ్, మన్నే రమేష్, సీతారామరాజు, చారి, ఆంజనేయులు యాదవ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలోనే మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలి




**బెల్లంపల్లి జూన్ 1 ప్రజా పాలన ప్రతినిధి:** బెల్లంపల్లి నియోజకవర్గంలోనే ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ను ఏర్పాటు చేయాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి లో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తే ఉమ్మడి జిల్లాలోని అన్ని మారుమూల ప్రాంతాలకు అందుబాటులో ఉంటుందని అటు చెన్నూరు నుండి మొదలు కొని మహారాష్ట్ర లోని శిరోన్చ తాలూకా ప్రజలకు మరియు ఇటు బెజ్జూర్ నుండి వాంకిడి వరకు ఉన్న అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని. కాబట్టి బెల్లంపల్లి లోనే మెడికల్ కాలేజ్ ని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు, లేనియెడల అన్ని రాజకీయ పార్టీ లను,విద్యార్థి సంఘాలను, యువజన సంఘాల ను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఎన్ సి పి పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి మద్దెల శ్రీనివాస్ మరియు యూత్ ప్రెసిడెంట్ కొండికొప్పుల పవన్ కుమార్ యూత్ ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి రాకేష్, మహిళా ప్రెసిడెంట్ చొప్పరి నందిని, ఎ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ కొత్త సందీప్ కుమార్, మరియు కార్యదర్శులు డెబ్బటి కిషోర్,ఐడపు ప్రదీప్,మధుకర్ కామెర దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరోనా పాజిటివ్ బాధితులకు మారి స్వచ్ఛంద సంస్థ అండ



**బాలపూర్, ప్రజా పాలన ప్రతినిధి :** కరోనా పాజిటివ్ వచ్చిన వారు డాక్టర్ సలహాలు సూచనలు పాటిస్తూ, అధైర్యపడవద్దు, భయపడవద్దని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కార్యక్రమాల పనుల్ని సమీక్షించి కరోనా టెస్టింగ్ సెంటర్ రైతు మార్కెట్ వద్ద కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయి హోమ్ ఐసోలేషన్ లో నివాసముంటున్న మూడు కుటుంబాలకి డ్రై రేషన్ ను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి చేతుల మీదగా అందజేశారు. మంత్రి మాట్లాడుతూ.... భారత గ్రామ నవనిర్మాణ మారి స్వచ్ఛంద సంస్థ వారు చేస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయినా ఎవరు కూడా అధైర్యపడవద్దు, భయపడొద్దు మీకు అండగా మేమున్నామని మారి స్వచ్ఛంద సంస్థ వాళ్లు భరోసా కల్పించారు. పౌష్టిక మైన ఆహారం, డాక్టర్ల సలహాలతో సకలంలో మందులు తీసుకోవాలని, జాగ్రత్తలు తీసుకుంటే కరోనా బారినుండి త్వరితగతిన కోలుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని , మీ చేతుల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గ దిప్ లాల్ చౌవాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు సిద్ధాల లావణ్య బీరప్ప, కార్పొరేషన్ కార్పొరేటర్లు, మారి సంస్థ కోఆర్డినేటర్ సాంబశివ, శివాని రెడ్డి, మహేశ్వరి ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలి



**బీరుపూర్, జూన్ 01 (ప్రజాపాలన ప్రతినిధి):** బీరుపూర్ మండలంలోని రైతులు లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని బిల్లులపై డీలర్ల సంతకం రైతుల సంతకాలు తప్పకుండ ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి జె. అనూష రైతులకు తెలియజేశారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని గ్రామా ల్లో తిరుగుతూ లైసెన్స్ లేకుండ అమ్మే మధ్యవర్తుల వద్ద కోని రైతులు మోసపోవద్దని వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందిం చాలని సూచించారు. బీ1మరియు బీ3 అని పిలువబడే విత్తనాలను ప్రభుత్వ అనుమతి లేదు. ఇలాంటి విత్తనాలు అమ్మినవారిపై కొన్నవారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని రైతులు జాగ్రత్తలు పాటించాలని అనూష తెలిపారు.

# మండలంలో 18 కరోనా పాజిటివ్ కేసులు

**వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి :** మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం 87 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 18 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్,స్వామి లు తెలిపారు.

# రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా నిత్యావసర సరుకుల పంపిణీ



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పాలన ప్రతినిధి :** ఎన్ని అడ్డంకులు ఎదురైనా నమ్మిన ప్రజల కోసం అండగా ఉండే రాజన్న మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో మాజీ భువనగిరి ప్రథమ పార్లమెంట్ సభ్యులు పేదల పెన్నిధి ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి 54వ జన్మదినం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో అనాజిపురం గ్రామంలో కరోనా వైరస్ సోకిన వ్యక్తుల కుటుంబాలకు,ఆశ వర్కర్లకు,గ్రామ పారిశుద్ధ్య సిబ్బందికి నిత్యావసర సరుకులు,మాస్కులు, శానిటైజర్స్ పంపిణీ చేసి మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమంలో విభిన్న పాత్ర నిర్వహించి తెలంగాణకు సంబంధించిన అందరూ పార్లమెంటు సభ్యులును ఒక తాటి మీదకి తీసుకువచ్చి పార్లమెంట్ జరుగుతున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు ఆత్మబలి దానాలు చేసుకున్నారని సకల జన ప్రజలు రోడ్లపైకి వచ్చి ఉద్యమం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వానికి ఇక్కడ పరిస్థితులు క్లుప్తంగా వివరించి పార్లమెంటులో కొట్లాడి తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చిన ఘనత రాజగోపాల్ రెడ్డిగారిది, భువనగిరి పార్లమెంట్ అయ్యాక ప్రప్రథమ పార్లమెంట్ సభ్యుడుగా గెలుపు పొందినాక భువనగిరి బిబినగర్ జనగామ రైల్వేస్టేషన్‌ల పునరుద్ధరణ మరియు భువనగిరి నియోజకవర్గంలో ఎన్నో ఏండ్ల నుండి పెండింగ్ లో ఉన్న జగదేవపూర్ కు వెళ్ళేదారిలో అండర్ పాసింగ్ బ్రిడ్జి, బీబీనగర్ పట్టణానికి వెళ్లేందుకు అండర్ పాస్ బ్రిడ్జి ఫ్లైఓవర్ ఏర్పాటు చేశారు. అతను ఎంపీ గా ఉన్న సమయంలో ఎస్టిమేట్ ప్రకారం కాకుండా ఎక్కువగా పని అయినందున నేను పని చేయను అని కాంట్రాక్టర్లు చేతులు ఎత్తివేస్తేన వెళ్లిపోవడంతో బునాది కాలువ పనుల గురించి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు రైతులు అందరూ కలిసి రాజగోపాల్ రెడ్డి దృష్టి కి తీసుకొని వెళ్లగానే వెంబడే తన స్వంత డబ్బులతో ఆకాలువ పనులు పూర్తి చేయించి రైతుల పాలిట దేవుడు అయ్యాడు అలాగే రాయగిరిలో సిలిండర్ పేలి చనిపోతే వారి కుటుంబాలకు 15లక్షల రూపాయలు స్వంతంగా ఇచ్చిన ఘనత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అలాగే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జనగామ లో తన తల్లి అయిన సుశీలమ్మ పేరుమీద 3కోట్ల రూపాయలతో ఒక వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి వృద్ధుల గుండెల్లో పెద్ద కొడుకు అయ్యాడు. ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు 3నెలలు ఉచిత కోచింగ్ ఉండడానికి వసతి సౌకర్యాలు అలాగే కోచింగ్ కోసం వచ్చేవారికి బస్ సౌకర్యం కల్పించి వారి పాలిట కుటుంబ సభ్యునిగా నిలిచి అని సౌకర్యాలు కల్పించాడు. ప్రతీక్ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవ కార్యక్రమములుచేసి అన్నా అంటే నేను ఉన్నా అని అర్ధరాత్రి సైతం అందుబాటులో ఉండి ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆపదలో ఉన్న పేద ప్రజలకు కోమటిరెడ్డి బ్రదర్స్ దేవుళ్ళు అయ్యారు ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొత్నక్ ప్రమోద్ కుమార్, గ్రామ సర్పంచ్ ఎదునూరి ప్రేమలత మల్లేశం,ఎం పి టి సి గుణకుంట్ల కల్పనా శ్రీనివాస్, ఉప సర్పంచ్ మైలారం వెంకటేష్,కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్,కైరంకొండ వెంకటేష్,గ్రామ వార్డు మెంబర్లు శ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షులు శ్రీరాం బాలరాజు,బోల్లపల్లి అశోక్, కసరబోయిన సాయి,గాయపాక వెంకటేష్, రాము,నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను

**పరిగి 1 జూన్ ప్రజా పాలన ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామములో ఐకెపి ద్వారా నిర్వంచబడుతున్న వరి ధాన్యం సేకరణ కేంద్రములో తీవ్రమైన భస్తాల కొరత ఏర్పడగా, అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెన్నకిష్టప్ప,మాజీ ఉప సర్పంచ్ సాయన్న.నర్సింలు, నిమ్మలి వెంకటయ్య,శ్రీనివాస్,అంజిలయ.రమేశ్ నాయక్, వారు గ్రామ రైతులు ఎదుర్కుంటున్న సమస్య ను వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పర్గి మాజీ ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని రాగ,వెంటనే మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి స్పందించి జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి, కాలి సంచులను పరిగి నుంచి తేచ్చుకునేటట్లు ఏర్పాటు చేయగా, 3000 బస్తాలను తెచ్చి రైతులకు వారు అందుబాటులో ఉంచారు. బస్తాలు పొందిన రైతులు మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ కి కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్



**కోరుట్ల, మే 31(ప్రజాపాలన ప్రతినిధి) :** కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 8 మందినీ అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి 32,300/- రూపాయలు నగదు,5 ద్విచక్ర వాహనాలు,7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

# నూకపల్లి డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించిన - ఎమ్మెల్సీ కవిత



**జగిత్యాల, జూన్ 01 (ప్రజాపాలన ప్రతినిధి):** జగిత్యాల నూకపల్లిలోని 4200 డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించడంతో నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జిల్లా కలెక్టర్ రవి చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ తో కలసి పర్యవేక్షించి పరిశీలించారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల ప్రజలు జిల్లా కావాలనే కొన్ని దశాబ్దాల కళ నెరవేర్చిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలోనే హైదరాబాద్ తరహాలో జగిత్యాలలో 4000 కు పైగా డబుల్ బెడ్రుమ్ ఇండ్లను సాంక్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందని ప్రతి పేదవారి ఇంటికల నెరవేర్చడమే కేసీఆర్ లక్ష్యం అని అన్నారు. ఇంటి నిర్మాణాలు చూస్తే కేసీఆర్ సంతోష పడతారని జగిత్యాల అభివృద్ధికి నా వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని సీఎం ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చుతు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కాలేజీలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి ఎంపీపీ రాజేంద్రప్రసాద్ జడ్పీటిసి సంగెపు మహేష్ దావ సురేష్ జడ్పీటీసీలు ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీ కౌన్సిలర్లు ప్యాక్స్ చైర్మెన్స్ తదితరులు తెరాస నాయకులు కార్యకర్తలు కవిత వెంట ఉన్నారు.

# వ్యాన్ ఢీకొని వృద్ధురాలు మృతి



**కోరుట్ల, జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :** కోరుట్ల పట్టణంలో అయిలాపూర్ రోడ్డులో రోడ్ దాటేటపుడు కోరుట్ల మండలం తిమ్మయ్య పల్లి గ్రామానికి చెందిన అల్లెపు నర్సవ్వ (60) అనే వృద్ధురాలినీ వ్యాన్ డీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

# ఎంపీపీ గంగారాం గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవితక్క



**జగిత్యాల, జూన్ 01 (ప్రజాపాలన ప్రతినిధి):** నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తో కలసి ఇటీవల కరోనాతో పోరాడి మరణించిన జగిత్యాల రూరల్ ఎంపీపీ గాజర్ల గంగారాం గౌడ్ చలిగల్ గ్రామంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎంపీపీగా ప్రజాసమస్యల పరిష్కారానికై పనిచేసిన వ్యక్తిని కరోనా కాటేయడం భాధాకరమని పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. గంగారం గౌడ్ మృతితో మంచి ఆత్మీయున్ని కోల్పోయానని తనకు వ్యక్తిగతంగా తీరని లోటని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దామోదర్ రావు ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడు దావ సురేష్ సర్పంచ్ ఎల్ల గంగానర్సు రాజన్న మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు మహేష్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ లో ఎటువంటి నామినేటెడ్ పదవులు భర్తీ చేయలేదు



**కోరుట్ల, జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి):** కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ లో ఇప్పటివరకు ఎలాంటి నామినేటెడ్ పోస్ట్ లు భర్తీ చేయలేదని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.నామినేటెడ్ పదవులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే మండలాల వారీగా, పట్టణాలలో పదవులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. దీనికి యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ సహకరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరాడు.


## ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| సి.మోహన్ | క్యాతనపల్లి | 9849720940 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| జి.కోటేశ్వరరావు | మధిర రూరల్ | 7793953443 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


# 5 ఏకరాల లోపు భూమి ఉన్న రైతులకే రైతుబంధు ఇవ్వాలి - ఎమ్మార్పీఎస్

**జగిత్యాల, జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ దుమాల గంగారాం మాదిగ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 5 ఎకరాలలోకు ఉన్న రైతులకు మాత్రమే రైతుబందు పథకం ఇవ్వాలని సీఎం కేసీఆర్ కు సూచించారు. వందల ఎకరాలు ఉన్న భూస్వామికి రైతుబంధును రద్దు చేయాలని అన్నారు. కరోనా చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చి పేద ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వందల వేల ఎకరాల భూస్వాములకు రైతుబంధును నిలిపివేసి ఆ బడ్జెటును కరోనా చికిత్స కోసం ఆరోగ్యశ్రీకి కేటాయించాలని సలహా ఇచ్చారు. కరోనా వారియర్స్ పారిశుద్ధ్య కార్మికులు ఆశ వర్కర్స్ అంగన్వాడి సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పేర్కొన్నారు. ఆస్తులు లేని కడు బీద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రిల్లో వైద్యంకోసం తాళి పుస్తలు అమ్ముకొంటు వైద్యం చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా వైద్యం పేరుతో కార్పొరేట్ ఆసుపత్రిలు చేస్తున్న దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని గంగారాం మాదిగ ఆగ్రహం వ్యక్తంచేశారు. జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి పడిగెల మల్లయ్య మాదిగ సారంగాపూర్ మండల ఇంచార్జి బెజ్జంకి సతీశ్ మాదిగ బోనగిరి కిషన్ మాదిగ దుమాల పెద్ద గంగారం మాదిగ నక్క సతీష్ మాదిగ బొల్లె అనిల్ మాదిగ మీసాల సాయిలు మాదిగ పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో సమానావకాశాలు

## బిసి నోట్‌బుక్



1. ఆర్టికల్ 16 ద్వారా పబ్లిక్ ఎంప్లాయిమెంట్ అవకాశాల్లో సమాన అవకాశాలను కల్పిస్తుంది.

1) There shall be equality of opportunity for all citizens in matters relating to employment or appointment to any office under the State.

2) No citizen shall, on grounds only of religion, race, caste, sex, descent, place of birth, residence or any of them, be ineligible for, or discriminated against in respect of, any employment or office under the State.

1. రాజ్యంలోని అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రభుత్వ ఉద్యోగ వసతుల్లో పౌరులందరికీ ఈ సమానావకాశాలు ఉండాలి.

2. మత, జాతి, కుల, లింగ, జన్మస్థానాలలో అన్నింటిని గాని లేక ఏ ఒక్కటిని గాని కారణంగా, ఉద్దేశించి ప్రభుత్వోద్యోగ అర్హతలలోనూ, ప్రభుత్వోద్యోగముల లోనూ చేర్చుకొనుటలోనూ పౌరులమధ్య వివక్షత చూపరాదు.

**బీసీ, ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక కేంద్ర, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు**

**వివరణ:** బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేసినప్పుడే ఆయా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వరంగ ఉద్యోగాల్లో 50 శాతం మేరకు గల రిజర్వేషన్లు సమర్థవంతంగా అమలు జరుగుతాయి.

3. అయినా జన్మస్థానాన్ని బట్టి రాష్ట్ర మరియు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వోద్యోగాలలోని స్థానిక సంస్థలలోని మరియు స్వాధికార సంస్థలలోని ఉద్యోగాలను స్థానికులకు కేటాయించు విధంగా చట్టాలు చేయు అధికారం పార్లమెంటుకు ఉన్నది. ఈ కేటాయింపు ఏదైనా ఒక తరగతికి లేక కొన్ని తర గతుల ఉద్యోగాలకు పరిమితమయి వుండాలి. ఈ కేటాయింపు ఉద్యోగుల నియామకం కంటే ముందు నిర్ణయించబడినవై ఉండాలి.

**ఆర్టికల్ 16(4) ప్రాధాన్యత**

4. అయినప్పటికీ, వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో, అవకాశాలలో ప్రత్యేక కేటాయింపులను ఏర్పరచు అధికారం రాజ్యానికి ఉంది. వెనుకబడిన తరగతుల వారు ప్రభుత్వ ఉద్యోగాల్లో తగినంతమంది లేనట్లు రాజ్యం అభిప్రాయ పడినపుడు మాత్రమే తదుచితమైన కేటాయింపులను చేయవచ్చు.

4ఎ. అయినప్పటికీ, షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ కులములకు చెందిన వారికి ప్రభుత్వోద్యోగాల్లో ప్రమోషన్‌లలో కూడా ప్రత్యేక కేటాయింపులను ఏర్పరచు అధికారం రాజ్యానికి ఉంది. ఉన్నత పదవులలో వారికి సీనియారిటి ప్రసాదించు అధికారము కూడా రాజ్యానికి ఉంది. షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ కులాల వారు తగినంత మంది ప్రభుత్వోద్యోగాల్లో లేనట్లు రాజ్యం అభిప్రాయపడినచో తదుచితమైన పదోన్నతులకు అనువైన కేటాయింపులను చేయవచ్చు.

4బి. పైన ఉదహరించిన 4, 4(ఎ)లను అనుసరించి ప్రత్యేకంగా కేటాయించిన స్థానాలు ఏ సంవత్సరములోనైనా భర్తీ కానిచో వాటిని తదుపరి సంవత్సరాల్లో భర్తీ చేయవచ్చు. అట్టి స్థానాల్లో ఏ సంవత్సరములోనైనా భర్తీ చేయవలసిన స్థానాలు కలిపి రిజర్వేషన్ అయ్యే స్థానాలు 50 శాతంకు మించితే ఆ విధంగా పరిగణించుటకు వీలులేదు.

5. అయినప్పటికీ, మతపరమైన సంస్థల నిర్వహణ కొరకు నియమితమయ్యే ఉద్యోగులూ యాజమాన్య హోదాలో ఉండు వారందరూ అదే మతమునకు చెందిన వారై ఉండ వలెననుటకు అభ్యంతరము ఉండరాదు.

(ఈ ఆర్టికల్, లేదా 19వ ఆర్టికల్‌లోని క్లాజు (1) లోని సబ్ క్లాజు (జి)లో ఏమి పేర్కొనబడినప్పటికి, సామాజికంగా మరియు విద్యా పరంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పౌరుల అభ్యున్నతి కోసం వారు (for the advancement of any socially and educationally backward classes of citizens) లేక షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల వారి అభ్యున్నతి కోసం ప్రయివేటు విద్యా సంస్థలతో సహా అన్ని విద్యా సంస్థలలో వారి ప్రవేశానికి సంబంధించి చట్ట పూర్వకంగా ప్రత్యేకమైన నిబంధనలను ప్రభుత్వం జారీ చేయవచ్చు. (సదరు విద్యా సంస్థ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందుతున్నా, పొందక పోయినా, ఈ నియమం వర్తిస్తుంది). అయితే, 30వ అధికరణంలో ఉదహరింపబడిన అల్ప సంఖ్యాకుల విద్యా సంస్థలకు ఈ క్లాజు వర్తించదు. (ఈ క్లాజు 93వ రాజ్యాంగ సవరణ ద్వారా 2005లో అదనంగా చేర్చబడింది).

రాజ్యాంగం మొదటి సవరణ ద్వారా 15వ ఆర్టికల్‌కు (4) క్లాజు అదనంగా చేర్చబడింది. అలా విద్యారంగంలో రిజర్వేషన్లకు రక్షణ కల్పించడం జరిగింది. మండల కమిషన్ సిఫారసులను అనుసరించి న్యాయస్థానాల తీర్పుల తదనంతరం కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో వెనుకబడిన తరగతుల వారికి 27 శాతం కోటాను రిజర్వేషన్లు కల్పిస్తూ, 2007లో కేంద్ర ప్రభుత్వం యాక్ట్ నెం. 5/2007ను తెచ్చింది. ఆ చట్టంలోని సెక్షన్ 3లో వెనుకబడిన తరగతు లను సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పౌరులుగా కేంద్ర ప్రభుత్వం చేత గుర్తించబడినవారు అని పేర్కొనడం జరిగింది. రిజర్వేషన్ల కోటాను 69 శాతానికి పెంచుతూ తమిళనాడు ప్రభుత్వం ఒక చట్టాన్ని తెచ్చింది. ఆ చట్టం పేరు తమిళనాడు వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల (విద్యాసంస్థల్లో, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు) చట్టం 1993.

తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ చట్టానికి రక్షణ కల్పించడానికి, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోకుండా చూడడానికి 9వ షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది. ఈ శాసనాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చడానికి 76వ రాజ్యాంగ సవరణ జరిగింది. వీటన్నిటికి ఆర్టికల్ 46 ప్రాతిపదిక. ప్రాథమిక హక్కుల ఆర్టికల్స్ కన్నా 46వ ఆర్టికల్ అధిక ప్రాధాన్యత గల ప్రాథమిక హక్కులకు సంబంధించినది.

**బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కులు, రిజర్వేషన్ల గురించి పట్టించుకోలేకపోయిన సామాజిక ఉద్యమాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాలు**

సామాజిక, ఆర్థిక, భావజాల, సాంస్కృతిక, సాహిత్య ఉద్యమ కర్తవ్యాల్లో భాగంగా 1990 నుండి దేశ వ్యాప్తంగా ప్రసంగాలు, పర్యటనలు, సంస్థల నిర్మాణాలు, కార్యక్రమాలు చేపట్టినప్పుడు అనేక అవరోధాలు, విమర్శలు ఎదురైనప్పుడు ఆయా సంఘాలను, ఉద్యమాలను, సంస్థలను, వ్యక్తులను చాలా సూటిగా ప్రశ్నించాను. మీరు గత దశాబ్దాల్లో ఉపాధ్యాయ సంఘాలుగా ఎస్సీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నప్పుడు ఎదుర్కొనే కుల వివక్ష గురించి, వాళ్ళకు ఇళ్ళు కిరాయికి దొరకక పోవడం గురించి, అందువల్ల వారికోసం ప్రత్యేకంగా క్వార్టర్స్ కట్టించాలని గానీ, స్థానికంగా లేకపోయినా, ఫర్వాలేదు అని గానీ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన డిమాండ్లు, అలాగే ఉద్యోగసంఘాలను, పౌరహక్కుల సంఘాలను, మానవ హక్కుల సంఘాలను, ప్రజాస్వామిక హక్కుల సంఘాలను, ఉద్యమ సంఘాలను, పార్టీలను ప్రశ్నించాను. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను, బ్యాక్‌లాగ్ పోస్టులను నింపాలని, ఆధునిక విద్య, ప్రభుత్వ ఉద్యోగం, భారత రాజ్యాంగ ఆర్టికల్ 21లో పేర్కొన్న జీవించే హక్కు అని, అలా జీవించే హక్కులకు సంబంధించిన ఆర్టికల్స్ పేర్కొంటూ, వాటిని సమర్థిస్తూ రిజర్వేషన్ కోటా నింపడానికి ప్రత్యేక కృషి, ఉద్యమాలు కనపడవు. వాటికోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు, కుల సంఘాలు, పార్టీలు మాత్రమే ఉద్యమిస్తూ వస్తున్నారు.

**భారత రాజ్యాంగం ఆర్టికల్ 17**

**అస్పృశ్యత, అంటరానితనం నిషేధించబడింది.**

అంటరానితనం, కుల వివక్ష, కుల దూషణ శిక్షార్హమైన నేరం.

**వివరణ:**

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989లో వచ్చింది. కారంచెడు హత్యాకాండ తర్వాత పెద్ద ఎత్తున సాగిన ఉద్యమాలు, పార్లమెంట్ సభ్యులు పట్టుబట్టడంతో ఈ చట్టం వచ్చింది. కులం పేరుతో అవమానిస్తే అంటరానితనాన్ని పాటిస్తే ఏడేళ్ళదాక శిక్ష. ఇందుకు ప్రత్యేకమైన కోర్టులు కూడా ఏర్పడ్డాయి.

సర్వమానవ సౌభ్రాతృత్వం ఈ ఆర్టికల్‌కు మూలం. అంటరానితనం, కుల వివక్ష అనేవి గత చరిత్రకాలపు పరిణామాల, అవశేషాల కొనసాగింపు.

**భారత రాజ్యాంగం ఆర్టికల్ 18**

**కితాబుల రద్దు**

1. సైన్యంలో శౌర్యానికి, విద్యలో పాండిత్యానికి మినహా రాజ్యం ఎవరికీ ఎటువంటి కితాబులను ఇవ్వరాదు.

2. పౌరులెవ్వరూ విదేశీ కితాబులను స్వీకరించరాదు.

3. లాభాయుత లేక విశ్వాసయుత రాజ్యపదవిలో ఉన్న భారత పౌరులు కాని వారెవ్వరూ రాష్ట్రపతి అనుమతి లేకుండా విదేశీ కితాబులను స్వీకరించరాదు.

4. రాష్ట్రపతి అనుమతి లేకుండా లాభాయుత లేక విశ్వాసయుత రాజ్యపదవిలో ఉన్న వ్యక్తులు విదేశాల నుంచి బహుమతులను గాని, ఇతర పారితోషికాలను గాని ఏ రకమైన విదేశీ ప్రభుత్వ ఉద్యోగాలను గానీ స్వీకరించరాదు.


(భారతరత్న, పద్మభూషన్, పద్మవిభూషణ్, పద్మశ్రీ అను జాతీయ పురస్కార ములు బిరుదుల కిందకు రావు. వాటిని పొందినవారు ఈ పురస్కార పూర్వకమైన పదములను స్వంత పేర్లకు చేర్చుకోరాదు. ఒకవేళ ఆ విధంగా పురస్కార పదములను స్వంత పేర్లకు చేర్చుకొనినచో ఆ పురస్కారములను ఉపసంహరించు అధికారము ప్రభుత్వానికి ఉంది. బాలాజీ రాఘవన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఏఐఆర్ 1996, ఎస్‌సి 770.)

**వివరణ:** ఆర్టికల్ 18లో జమిందారు, జాగీరుదారు, భూస్వామి, పోలీస్ పటేల్, మాలి పటేల్, పట్వారీ, పాటిల్, వతన్‌దార్, సంస్థానాధీశులు, సర్దార్, రాజు, రెడ్డి, బహదూర్, రావు, రాయ్, సర్ మొదలైన రాజరికాల కాలంనాటి కితాబులు, బిరుదులు, పదవుల పేర్లు ఇంటిపేర్లుగా, కులం పేర్లుగా కొనసాగుతున్నాయి. కితాబులు రద్దు చేసిన ఈ ఆర్టికల్ ద్వారా రద్దు చేయకపోవడం గమనించదగినది. వీటిని ఎందుకు రద్దు చేయాలో అనే అంశాలని ఆస్థిహక్కు ఆర్టికల్ వివరణలో చూడవచ్చు. ఆర్టికల్ 18 ప్రకారం వీటితోపాటు కులాలను సూచించే తోకలను, కుల చిహ్నాలను, పదవులను సూచించే తోకలను... అన్నిటిని ఇప్పటికైనా, ఎప్పటికైనా రద్దు చేసినప్పుడే కులాతీత, మతాతీత మానవీయ సమాజం, మానవీయ సంబంధాలు ప్రేమ, కరుణ, పరోపకారం, సహృదయత వెల్లివిరుస్తుంది.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

# ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలి

**మధిర ప్రజా పాలన ప్రతినిధి :** మధిర మునిసిపాలిటి మరియు మధిర నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ హాస్పటల్ లో ఉన్న సమస్యల గురించి , అయ్యా ! మధిర నియోజకవర్గ కేంద్రంలో ఉన్న మధిర సి హెచ్ సి హాస్పటల్ మరియు నియోజకవర్గంలో ఉన్న , అన్ని ఏ హెచ్ సి లో డాక్టర్లు మరియు సిబ్బంది తగినంత మంది లేక పోవడం వలన ప్రజలకు సరైన వైద్య సౌకర్యాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు . అత్యవసర పరిస్థితులలో సరైన సమయంలో వైద్య సౌకర్యం అందక ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి లు కూడా ఉన్నవి . కావున మధిర సి హెచ్ సి , మరియు నియోజకవర్గం పరిధిలోగల అన్ని పీ హెచ్ సిలలో వైద్యులు మరియు వైద్య సహాయక సిబ్బంది మరియు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ పోస్టులను వెంటనే భర్తీ చేయగలర ఖమ్మం జిల్లాలో మంత్రి గారికి సంబంధించిన ప్రైవేటు మమత మెడికల్ కాలేజీ మాత్రమే ఉన్నది , పేదలు బడుగు బలహీన వర్గాల వారు ప్రైవేట్ కాలేజీలో చదువుకోవాలంటే ఆర్థిక స్తోమత లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున మా ఖమ్మం జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీని మంజూరు చేయగలరు , మన రాష్ట్రంలో అన్ని జిల్లాలకు మెడికల్ కాలేజీ మంజూరు చేసి మా ఖమ్మం జిల్లా కు మాత్రం ఇప్పటివరకు ప్రభుత్వ కాలేజీ మంజూరు చేయలేదు దయచేసి



ఇప్పడికి ఐన తమరు మా జిల్లా కు ఒక మెడికల్ కాలేజీని మంజూరు చేయగలరని మా యొక్క విన్నపము . మరియు మధిర సీహెచ్‌సీ హాస్పిటల్ గా ఉన్నటువంటి హస్పత్రిని ఏరియా హాస్పిటల్ గా మార్చగలరు . మధిర మరియు నియోజకవర్గం పీహెచ్‌సీ పరిదిలో కోవిడ్ టెస్ట్ లు పెంచగలరు , వ్యాక్సినేషన్ ను పూర్తి స్థాయిలో వేయగలరు .కొన్ని హాస్పిటల్స్ ఉన్న బిల్డింగ్స్ శిదిలవవాస్తలో ఉన్నవి వాటిని పూర్తిగా తొలగించి కొత్త బావనలను నిర్మించ గలరు ఈ కార్యక్రమంలో షోరూంశెట్టి కిషోర్ మిరియాల రమణగుప్తా దా రా బాలరాజు నవీన్ రెడ్డి చావా వేణు చిట్టి బాబు పాల్గొన్నారు.

# కరోనా బాధితులకు అల్పాహారం

**మధిర, ప్రజా పాలన ప్రతినిధి :** మధిర ప్రభుత్వ ఆస్పటల్ వద్దకు కరోన టెస్టుల కోసము వ్యాక్సిన్ కోసము ఉదయాన్నే వచ్చి లాక్ డౌన్ కారణంగా టిఫిన్ చేయడం ఇబ్బందిగా ఉన్న విషయాన్ని గమనించి. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తేల వసంతయ్య మెమోరియల్ స్కూల్ నందు అల్పాహారంఏర్పాటు చేయడం జరిగింది .ఈ అల్పాహారం కేంద్రాన్ని సిపిఎం పార్టీ లిజిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి బీమరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ముందు జాగ్రత్త చర్యలు లేమి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. కరోనా కష్టకాలంలో కరోనా పేషెంట్లను కుటుంబ సభ్యులు సైతం దూరం పెడుతున్న సందర్భంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వారికి లిఐసోలేషన్ క్యాంపులు మందులు భోజనం అల్పాహారంవంటివి అందించి పేద కుటుంబాలకు అండగా ఉంటున్నామని తెలియజేశారు. ఢిల్లీ నుండి గ్రామం వరకు సిపిఎం పార్టీ కార్యకర్తలుబీ కమిటీలు తమ శక్తి మేర ప్రజలకు అండగా ఉండి సేవలు అందిస్తున్నారని అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో



కమ్యూనిస్టు ప్రభుత్వాలు మాత్రమే ప్రజల ప్రాణాలు కాపాడుకోవడం కోసం ప్రణాళికలు రూపొందించి పనిచేస్తున్నాయని మిగతా పార్టీలు ప్రజల ప్రాణాలు గాలికి వదిలేసి రాజకీయాలు చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి సీలం నరసింహారావు రూరల్ కార్యదర్శి మందా సైదులు పార్టీ పట్టణ మండల నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ పడకండి మురళి మద్దాల ప్రభాకర్ వి మధు మండవ కృష్ణారావు ఓట్ల శంకర్రావు ఆవుల శ్రీనివాసరావు వనమా కృష్ణయ్య షేక్ ఉద్దండుసాహెబ్ దోర్నాల విజయ్ షేక్ సైదులు ఓట్ల అజయ్ షేక్ కాజా తదితరులు పాల్గొన్నారు. లిపేషెంట్ల సౌకర్యార్థం అల్పాహార కేంద్రాన్ని కొద్దిరోజులపాటు కొనసాగిస్తామని తెలియజేశారు

# 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి సిసి రోడ్ల ప్రొసిడింగ్ అందజేత



**పరిగి 1 జూన్ ప్రజా పాలన ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిదిలోని 8 గ్రామాలకు 15 వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ప్రతి గ్రామానికి రెండు లక్షల చొప్పున సిసి రోడ్ల ప్రొసిడింగ్ లను ఎంపిటిసిలకు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరవింద్ రావు , జెడ్పిటిసి హరిప్రియ ప్రవీణ్ రెడ్డి ,వైస్ ఎంపీపీ సత్యం,సుల్తాన్ పూర్ ఎంపిటిసి వెంకటరామిరెడ్డి ,తెరాస సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# కుటిర పరిశ్రమల వైపు మహిళలు. సర్పంచ్ రాజిరెడ్డి




**పరిగి, జూన్ 1, ప్రజాపాలన ప్రతినిధి :** కుటిర పరిశ్రమలవైపు మహిళలు ఆకార్షితులు అవ్వాలని దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కె రాజిరెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో మంగళవారం బ్యాంకు లింకేజీ తో మహిళా సంఘం సభ్యురాలికి రూపాయలు లక్షతో మిర్చి. పిండి గిర్నీ మంజూరరూ కావడంతో దోమ సర్పంచ్ రాజిరెడ్డి ప్రారంభించారు. అనంతరం గిర్నీని పరిశీలించి మహిళ. సంఘాలకు పొదుపు తో పాటు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మహిళలు ఆసక్తి చూపే యూనిట్లు ఏర్పాటు ఏర్పాటు చేయించి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలని సర్పంచ్ సూచించారు. ప్రతి నెల పొదుపు చేసే మహిళలకు స్త్రీనిది ద్వారా రుణాలు మంజూరికి సంబంధిత సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్ ఏపీఎం సాయన్న వార్డ్ సభ్యులు లక్ష్మణ్. అంజిలయ్య సీసీ లు నారాయణ. జంగయ్య వీబీకే లు భాగ్యమ్మ మాదవి సుజాత స్నేహ సంఘం అధ్యక్షులు కె బాలమణి యూనిట్ నిర్వాహకులు పద్మమ్మ పాల్గొన్నారు

# ప్రభాస్ 2వ సినిమా 'వార్'ను మించి ఉంటుందట!




ప్రభాస్ రాధే శ్యామ్ షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది. ఒకటి రెండు వారాల బ్యాలన్స్ వర్క్ మిన హా విడుదలకు సిద్దం అయ్యింది. ఇక ప్రభాస్ ఆదిపురుష్ మరియు సలార్‌ల సినిమా షూటింగ్స్ పరిస్థి తులు అనుకూలిస్తే మూడు నాలుగు నెలల్లోనే పూర్తి అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఇక వచ్చే ఏడాదికి నాగ్ అశ్విన్ మూవీని వాయిదా వేశారనే వార్తలు వస్తున్నాయి. వరుసగా సినిమాలు చేస్తున్న ప్రభాస్ తాజాగా బాలీవుడ్ లో తన రెండవ సినిమా కు దాదాపుగా ఓకే చెప్పేశాడు. హిందీలో ప్రభాస్ మొదటి సినిమా ఆదిపురుష్ కాగా రెండవ సినిమా సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వంలో రూపొందబోతుంది. సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ప్రభాస్ మూవీ గురించి బాలీవుడ్ మీడియా సర్కిల్స్ లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. వార్ సినిమా తో దర్శకుడిగా సిద్దార్థ్ ఆనంద్ స్టార్ డమ్ మరింతగా పెరి గింది. ప్రభాస్ తో చేయబోతున్న సినిమాను అతడు వార్ ను మించిన యాక్షన్ మూవీగా తెరకెక్కించేం దుకు స్క్రిప్ట్‌ను రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా లో మరో స్టార్ కూడా ఉంటాడని అంటున్నారు. వార్ సినిమా లో హృతిక్ రోషన్ మరియు టైగర్ ష్రాఫ్ లు నటించిన విషయం తెల్సిందే. మరి ప్రభాస్ తో ఎవరు నటిస్తారనేది చూడాలి. ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న ఆదిపురుష్ మరియు సలార్ చిత్రాల తర్వాత వార్ దర్శకుడితో సినిమా పట్టాలెక్కే అవకాశం ఉంది. హిందీ ప్రేక్షకులు ఇప్పటికే ప్రభాస్ ఏ భాషలో సినిమా చేసినా కూడా ఆధరించేందుకు సిద్దంగా ఉన్నారు. కనుక ఆయన హిందీ సినిమా చేస్తే మరింతగా బిజినెస్ అయ్యే అవకాశం ఉ ందంటున్నారు. రికార్డు బ్రేకింగ్ వసూళ్లతో సాహో మూవీ బాలీవుడ్ ప్రేక్షకులకు విపరీతంగా నచ్చింది. ఇప్పుడు అంతకు మించి అన్నట్లుగా రా ఏజెంట్ గా సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వం లో ప్రభాస్ తన రెండవ హిందీ సినిమాను చేసేం దుకు సిద్దం అవుతున్నాడు. త్వర లోనే ఆ సినిమా పట్టాలెక్కే అవకా శం ఉందంటున్నారు. అధికారికం గా ప్రకటన రావాల్సి ఉంది.

# రాంచరణ్ రోల్ ఆ రేంజిలో ఉండబోతుందా..?



టాలీవుడ్ మెగాపవర్ స్టార్ రాం చరణ్ – దక్షిణాది స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్ లో రాబోతున్న పొలిటికల్ యాక్షన్ మూవీ పై రోజురోజుకి అంచనాలతో పాటు పుకార్లు కూడా అదే రేంజిలో హల్చ ల్ చేస్తున్నాయి. శంకర్ దర్శకత్వం లో చేయబోయే సినిమా రాంచరణ్ కెరీర్లో 15వది. బేసిగ్గా శంకర్ సిని మా అంటేనే అంచనాలు భారీగా నెలకొంటాయి. అలాంటిది ఓ తెలుగు హీరోతో శంకర్ సినిమా అనేసరికి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. ప్రస్తుతం ఈ కాంబో మూవీ కోసం మెగాఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వినయ విధేయ రామ ఫ్లాప్ తర్వాత రాంచరణ్ దర్శకధీరుడు రాజమౌళి తో ఆర్ఆర్ఆర్ అనే పాన్ ఇండి యా మల్టీస్టారర్ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఆర్ఆర్ ఆర్ పూర్తి కాగానే రాంచరణ్ శంకర్ సినిమా షూటింగ్ లో పాల్గొనాలని భావిస్తున్నాడు. ప్రస్తుతం చరణ్ చేతిలోని మూవీ ప్రాజెక్టులు బట్టే ఎంత జాగ్రత్తగా కెరీర్ బిల్డ్ చేసు కుంటున్నాడో తెలుస్తుంది. మరో వైపు శంకర్ తో సినిమా అనౌన్స్ చేసినప్పటి నుండి సినిమా పై ఊహ గానాలతో పాటు సమస్యలు కూడా అదేవిధంగా అల్లుకున్నాయి. డైరెక్టర్ శంకర్ చేతిలో ప్రస్తుతం భారతీ యుడు సీక్వెల్ వివాదం కూడా నడుస్తుంది. ఇటు చూస్తే రాంచరణ్ మూవీకి సంబంధించి ప్రీ–ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. గతకొన్ని నెలలుగా శంకర్ భారతీయుడు సీక్వెల్ విషయంలో వివాదాలు ఎదుర్కొంటున్నాడు. కానీ ఇటీవల సమాచారం ప్రకారం.. రాంచరణ్ సినిమాను ఎలాగైనా పట్టాలెక్కించే ఆలోచనలో ఉన్నట్లు వార్తలొచ్చాయి. అయితే ఈసారి రాంచరణ్ తో ఓ ఛాలెంజింగ్ రోల్ చేయించనున్నట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే చరణ్ క్యారెక్టర్ పై ఇండస్ట్రీలో పలు ఊహగానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి సమయంలో మరో క్రేజీ న్యూస్ ఇండస్ట్రీలో హల్చల్ చేస్తోంది. ఏం టంటే.. రాంచరణ్ ఈ సినిమాలో ఓ యూనిక్ రోల్ చేయనున్నాడని.. అలాగే ఆ క్యారెక్టర్ కోసం తన శారీరకంగా మానసికంగా అన్నివి ధాలా సన్నద్ధం అవుతున్నాడని టాక్. మరి రాంచరణ్ ఇదివరకు మగధీర – రంగస్థలం లాంటి సిని మాల్లో అద్భుతమైన రోల్స్ చేసాడు. ఇప్పుడు శంకర్ సినిమాలో కూడా రాంచరణ్ అలాంటి క్యారెక్టర్ చేయ నున్నట్లు సినీవర్గాలలో బజ్ వైరల్ అవుతోంది. ఈ సినిమాను దిల్ రాజు నిర్మించనుండగా.. హీరోయిన్ ఎవరినేది ఇంకా తెలియాల్సి ఉంది.

# 'పుష్ప' సినిమాలో భాగం కానున్న ఒకప్పటి లవర్ బాయ్..?



అల్లు అర్జున్ – డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ "పుష్ప". ఎర్ర చందనం స్మగ్లింగ్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయను న్నారు. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తుండగా.. మలయాళ స్టార్ ఫహాద్ ఫాజిల్ విలన్ గా నటిస్తున్నారు. ప్రకాష్ రాజ్ – జగపతిబాబు – సునీల్ – అనసూయ కీలక పాత్రలు పోషిస్తు న్నారు. అయితే ఇప్పుడు ఈ చిత్రంలో ఒకప్పటి టాలీవుడ్ లవర్ బాయ్ తరుణ్ కూడా భాగం కాబోతున్నాడని ఫిలిం సర్కిల్స్ లో పుకార్లు షికారు చేస్తున్నాయి. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలుపెట్టిన తరుణ్.. 'నువ్వే కావాలి' సినిమాతో హీరోగా పరిచయమయ్యాడు. పాతికేళ్ల వయసులోనే ఇండస్ట్రీ హిట్ అందుకున్న తరుణ్.. లవర్ బాయ్ ఇమేజ్ ని సొంతం చేసుకున్నాడు. ఈ క్రమంలో 'నువ్వులేక నేను లేను' 'నువ్వే నువ్వే' 'ప్రియమైన నీకు' 'ఎలా చెప్పను' 'నీ మనసు నాకు తెలుసు' వంటి సినిమాలతో ప్రేక్షకులను మెప్పించాడు. అయితే కథల ఎంపికలో పొరపాట్లు చేయడంతో ఆ తర్వాత వరుస అపజయాలు అందుకున్నాడు. ఎన్ని ప్రయోగాలు చేసినా లాభం లేకపోవడంతో సినిమాలను పక్కన పెట్టి బిజినెస్ పై దృష్టి పెట్టాడు. ఈ నేపథ్యంలో రీసెంటుగా నటుడిగా కాకుండా తన తల్లి బాటలో డబ్బింగ్ ఆర్టిస్టుగా సరికొత్త అవతారమెత్తాడు తరుణ్. ఫహాద్ ఫాజిల్ – సాయి పల్లవి జం టగా నటించిన 'అనుకోని అతిథి' సినిమా ఇటీవలే ఆహా ఓటీటీలో విడుదలైంది. ఇందులో ఫహాద్ కు తరుణ్ డబ్బింగ్ చెప్పడం విశేషం. మలయాళ నేచురల్ స్టార్ వాయిస్ కి సరిపోయేలా తరుణ్ డబ్బింగ్ చెప్పాడని అందరూ మెచ్చుకున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు 'పుష్ప' లో విలన్ రోల్ లో నటిస్తున్న ఫహాద్ కు తరుణ్ చేతనే డబ్బింగ్ చెప్పించే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. 'అనుకోని అతిథి' సినిమాలో పాత్రకు సెట్ అయినట్లు తన వాయిస్ విలన్ పాత్రకు సూట్ అవుతుందో లేదో చూడాలి. తరుణ్ 'పుష్ప' సినిమాలో భాగం కానున్నట్లు వస్తున్న వార్తల్లో నిజమెంతో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# పింక్ బికినీలో అందాలు దాచినా దాగవులే!




ఇటీవల మాల్దీవుల విహారం నుంచి సోఫీ వరుస ఫోటోలను షేర్ చేసిన సంగతి తెలిసిందే. ఆ ఫోటోలన్నీ క్షణాల్లో అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. బికినీ బీచ్ సెలబ్రేషన్స్ సహా యోగా జిమ్ సెషన్స్ వాకింగ్ సెషన్స్ అంటూ సోఫీ ఫోటోలు నిరం తరం ఇంటర్నెట్ లో అగ్గి రాజేస్తుం టాయి. పబ్లిసిటీ స్టంట్ లో సోఫీ సహజంగానే పీహెచ్డీ పూర్తి చేసింది. సోఫీ చౌదరి బికినీ ట్రీట్ గత రెండ్రోజులుగా హీట్ పెంచుతూనే ఉంది. తాజాగా పింక్ హాట్ బికినీతో మరో సారి అగ్గి రాజేసింది. అందమైన నీలిరంగు సముద్రం పరిసరాల్లో బికినీ ధరించి ఎంతో ఆస్వాధనలో ఉంది. సూర్యరశ్మి లో ఇలా సేద దీరుతోంది. పింక్ బికినీలో అందాలు దాచినా దాగడం లేదు! అంటూ అభిమానులు ఈ ఫోటోపై కామెంట్లను గుప్పిస్తున్నారు. సోఫీ తెలుగు వారికి సుపరిచితమే. 1నేనొక్కడినే లో ఐటెమ్ నంబర్ తో అదరగొట్టిన ఈ బ్యూటీ ప్రస్తుతం టీవీ రియాలిటీ షోలు.. యోగా కోచింగ్ తో నిరంతరం బిజీగా ఉంది.

# చెల్లెలితో స్టార్ హీరోయిన్ స్టైలిష్ పిక్!



టాలీవుడ్ నుండి వెళ్లి బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా ఎదుగుతుంది ఢిల్లీ వయ్యారి తాప్సి. ఆమె గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. 'ఝుమ్మంది నాదం' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన తాప్సీ.. అతి తక్కువ కాలంలోనే టాలీవుడ్ లో నటిగా మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. అలాగే టాలీవుడ్ బడా స్టార్స్ అందరితో సినిమాలు చేసేసింది. తెలుగులో మిస్టర్ పర్ఫెక్ట్ వీర ఆనందో బ్రహ్మ గంగ నీవెవరో లాంటి హిట్స్ తన ఖాతాలో వేసు కొని బాలీవుడ్ వైపు వెళ్లిపోయింది. అమ్మడు తెలుగులో చివరిగా కని పించిన సినిమా నీవెవరో. నిజానికి అమ్మడు మొదటి నుండి బాలీవుడ్ ఇండస్ట్రీలో సెటిల్ అవ్వాలనే కోరికతోనే ఇండస్ట్రీలో అరంగేట్రం చేసిందట. అందుకే ఏదైనా బాలీవుడ్ లోనే తేల్చుకోవాలని నిర్ణయించుకొని మళ్లీ సౌత్ వైపు చూడట్లేదు. తెలుగులో గ్లామర్ పరంగా సినిమాలు చేసింది కానీ నటనపరంగా హిందీలోనే మంచి గుర్తింపు పొందింది. ఆ మధ్యలో తన ఫస్ట్ ఫిల్మ్ ఫేర్ అవార్డు కూడా అందుకుంది. ఇక తాప్సీ మెల్లమెల్లగా బాలీవుడ్ ఇండస్ట్రీలో తన సత్తా చాటుకుంటుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో నాలుగు భారీ ప్రాజెక్ట్స్ ఉన్నాయట. ఇదిలా ఉండగా.. తాప్సీ సోషల్ మీడియాలో కూడా చాలా చురుకుగా ఉంటుంది. అందుకే ఎప్పటికప్పుడు తన సినిమాలకు తనకు సంబంధించి ఫోటోలు వీడియోస్ పోస్ట్ చేస్తుంటుంది. తాజాగా అమ్మడు తన చెల్లి షగున్ కలిసి ఉన్న పిక్ షేర్ చేసింది. అలాగే ఇలాంటి కష్టకాలంలో మానసికంగా ఆలోచనల నుండి బయటపడటానికి తనకు సిస్టర్ సహకారం అందించిందని తెలిపింది. అలాగే ఈ జూన్ నెలను తానేంతో హై స్పిరిట్ అండ్ హై హోప్ తో ప్రారంభించినట్లుగా తెలిపింది. మనం ఇంకా సపోర్ట్ సిస్టమ్ లోనే ఇరుక్కున్నాము. దాని నుండి బయటపడి ఆ సిస్టమ్ ను వేలాడదీయండి.. మేం ఇప్పుడే బయటపడ్డాము" అనే విధంగా ఆధ్యాత్మిక మాటలతో తాప్సీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇంకా ఆ ఫోటోలో తాప్సీ ఆమె సిస్టర్ ను చూస్తుంటే ఎంతో చూడముచ్చటగా ఉంది. ఇద్దరు వైట్ క్రాప్ టాప్ లో ఎంతో క్యూట్ గా కనిపిస్తున్నారు. అలాగే డ్రెస్ కు తగ్గట్టుగా మేచింగ్ హెయిర్ బ్యాండ్స్ – షూస్ – స్లింగ్ బ్యాగ్ ధరించి కనిపిస్తుంది. అలాగే తాప్సీ సిస్టర్ షగున్.. వైట్ టాప్ అండ్ బ్లూ జీన్స్ లో చాలా అందంగా మురిపిస్తుంది. ప్రస్తుతం వన్ను సోదరిల పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989